నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 27-9-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:31 సంచిక:48 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

ఆగని శోధనలో-బా
గోగులు బేరీజు వేసు కొనుటకు విబుధుల్
వేగిరమున జూచుకొనెడి
గూగులు నీదినమున కనుగొనిరి మహాత్ముల్

(27-9-1998 గూగుల్ స్థాపన)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

కట్టు బొట్టు సంస్కృతి
కాలంతో సహజ మార్పు
అడ్డుకుంటే ఆగుతుందా
అధునాతన నిత్య చేర్పు
గతంలోనే ఉంటనంటే
గల్లంతే నేడు బతుకు
అప్ డేటిక అవకపోతే
అందబోదు ఏ మెతుకు



-వేల్పుల నారాయణ
9440433475

హూవర్ డ్యామ్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి..

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : అమెరికాలోని నేవడ, అరిజోన రాష్ట్రాల సరిహద్దులో కొలరాడో నదిపై ఎనిమిది దశాబ్దాల క్రితం నిర్మించిన అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు హూవర్ డ్యామ్ ఎంతో ఆదర్శవంతమైందని, ఇక్కడి నీటి వినియోగం, అమలవుతున్న రక్షణ చర్యలు ఆచరించదగినవని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. అమెరికాలో అధికారిక పర్యటనలో ఉన్న ఆయన బుధవారం నాడు రాష్ట్ర ప్రతినిధి బృందంలో ఉన్న ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ

ఎన్.బలరామ్, స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ ఇంకా ఇతర అధికారులతో కలిసి హూవర్ డ్యామ్ ను సందర్శించారు. ఫెడరల్ గవర్నమెంట్ అధికారులు వారికి ప్రాజెక్టు వివరాలను స్వయంగా వివరించారు.

తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడిన కాలంలో 1931-36 మధ్య నిర్మించిన ఈ ఆర్క్ గ్రావిటీ నిర్మాణం ఒక ఇంజనీరింగ్ అద్భుతమని, ఇక్కడ గల 17 జనరేటర్ల ద్వారా 2080 మెగావాట్ల జల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, తద్వారా మూడు రాష్ట్రాల విద్యుత్ అవసరాలను తీరుస్తుందని అధికారులు వివరించారు. ఈ ప్రాంతంలోని మూడు ప్రధాన పట్టణాల్లో ఉన్న 80 లక్షల మంది ప్రజల మంచినీటి అవసరాలతో పాటు సాగునీటి అవసరాలు కూడా హూవర్ డ్యామ్ తీరుస్తుందని వారు వివరించారు. 726 అడుగుల ఎత్తు, 1244 అడుగుల పొడవు ఉన్న ఈ డ్యామ్ వెనుక ఒక పెద్ద కృత్రిమ సరస్సు ఏర్పడిందని, పూర్తి నీటి నిలువ సామర్థ్యం ఉన్నప్పుడు 185 కిలోమీటర్ల పొడవున నీటితో విస్తరించి ఉంటుందని వివరించారు. ఏటా సుమారు 80 లక్షల మంది పర్యాటకులు దీన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అక్కడ జరుగుతున్న జల విద్యుత్తు ఉత్పాదకత, యంత్రాల సామర్థ్యం, నీటి లభ్యత, అడుగడుగునా ఏర్పాటు చేసిన రక్షణ చర్యలు, ఇంకా ఇతర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో గల జల విద్యుత్తు ప్రాజెక్టుల సమాచారంతో బేరీజు వేస్తూ హూవర్ డ్యామ్ జలవిద్యుత్తు ఉత్పాదకతను స్ఫూర్తిగా తీసుకొని మన ప్రాజెక్టుల సామర్థ్యం పెంపుదలకు, రక్షణ మెరుగుదలకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర అధికారులను కోరారు. ఈ సందర్భంగా 1931 నుండి 35 మధ్య జరిగిన డ్యామ్ నిర్మాణ దృశ్యాలను, ఫోటోలను డ్యామ్ అధికారులు ప్రదర్శించారు.

వర్చువల్ రియాలిటీ సాయంతో బొగ్గు ఉత్పత్తి ఒక అద్భుతం

మైనెక్స్-2024 అంతర్జాతీయ ప్రదర్శనలో భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర ప్రతినిధి బృందంతో కలిసి వివిధ ప్రఖ్యాత కంపెనీల స్టాల్స్ ను సందర్శించారు. శాండ్విక్ కంపెనీ స్టాల్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంటిన్యూయస్ మైనర్ యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం అదే స్టాల్లో ఏర్పాటు చేసిన వర్చువల్ రియాలిటీ మైనింగ్ టెక్నాలజీని స్వయంగా పరిశీలించారు.

ఈ వర్చువల్ రియాలిటీ ద్వారా గని లోపల పరిస్థితుల్ని కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నందు వల్ల యంత్రాలను నడిపే ఆపరేటర్లు దీనితో మెరుగైన శిక్షణ పొందేందుకు అవకాశం ఏర్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఈ వర్చువల్ రియాలిటీతో గని యొక్క పని ప్రదేశానికి యంత్రాన్ని పంపించి అక్కడి పరిస్థితులను వెలుపలు నుండే అంచనా వేస్తూ బొగ్గును త్రవ్వొచ్చని, ఇది అత్యాధునిక మైనింగ్ పద్ధతిగా నిలుస్తుందని నిర్వాహకులు చెప్పారు. భట్టి స్వయంగా వర్చువల్ రియాలిటీ సాంకేతికతను హెడ్ గేర్ ధరించి పరిశీలించారు.

ఈ సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలు అద్భుతం అని, ఈ ఆధునిక సాంకేతికత వల్ల కార్మికులకు చిన్న ప్రమాదం జరగకుండా ఉత్పత్తిలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ తరహా సాంకేతికతను ప్రస్తుత గనుల్లో, భవిష్యత్తు గనుల్లో ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని బృందంలో ఉన్న సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ను కోరారు. ఈ ప్రదర్శనలో ఇంకా రోనాల్డ్ రోస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు

హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎవరైనా ఆసుపత్రికి వెళితే తరచూ ప్రాథమిక పరీక్షలు చేయాల్సి వస్తుందని, హెల్త్ కార్డులు లేకపోవడం వల్లే తరచూ ప్రాథమిక పరీక్షలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. అందుకే రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటలైజ్ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొఫైల్ డిజిటలైజ్ చేస్తామన్నారు. హెల్త్‌కార్డుల్లో గత చికిత్స వివరాలు పొందుపరుస్తామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యానగర్‌లో శుక్రవారం దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్‌ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. క్యాన్సర్ చికిత్స కోసం పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని మంత్రి దామోదర రాజనర్సింహకు సిఎం సూచించారు. పేదలకు వైద్యం అందించడంలో దుర్గాబాయి దేశ్ ముఖ్ హాస్పిటల్ మరొక అడుగు ముందుకు వేయడం అభినందనీయమని పేర్కొన్నారు. క్యాన్సర్ మహమ్మారితో చాలా మంది అనేక ఇబ్బందులు పడుతున్నారని, క్యాన్సర్ చికిత్స పేదలకు భారామవుతుందని అన్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సమర్థుడైన వ్యక్తి ఆరోగ్య శాఖకు మంత్రిగా ఉన్నారని అన్నారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ హాస్పిటల్ యాజమాన్యం తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతిపాదనలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

మూసీ పరివాహ ప్రాంతాల్లో అధికారుల సర్వే..

- రివర్ బెడ్‌లో నిర్మాణాలపై మార్కింగ్

హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాజధానిలో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో హైటెన్షన్ నెలకొంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య అధికారులు సర్వే చేస్తున్నారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 25 ప్రత్యేక సర్వే బృందాలు పర్యాటిస్తున్నాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు, రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మేడ్చల్‌లో 5 బృందాలు సర్వే చేస్తున్నాయి. నదీ గర్భంలోని నిర్వాసితుల నిర్మాణాల వివరాలను రెవెన్యూ అధికారులు అడిగి తెలుసుకుంటున్నారు. మూసీ నదిలో ఉన్న బఫర్ జోన్‌లోని నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు సర్వే చేపట్టారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఇది కొనసాగుతోంది. గోల్కొండ పరిధిలోని ఇబ్రహీంబాగ్ ప్రాంతంలోనూ సర్వే చేశారు. లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో అధికారులు సర్వే చేస్తున్నారు. రివర్‌బెడ్‌లో నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికే 13 వేలకుపైగా ఆక్రమణలను ప్రభుత్వం గుర్తించింది. అర్హులైన పేదలకు పునరావాసం కల్పించేందుకు వివరాలు సేకరిస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ పరిసరాల్లో సుమారు 40వేల ఇండ్లు చెదిరిపోనున్నాయి. కాగా, ప్రాణాలైనా ఇస్తాం కానీ.. హైడ్రా బుల్డోజర్లను రానిచ్చేది లేదంటూ మూసీ పరీవాహక ప్రాంత వాసులు అంటున్నారు. తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు. రూపాయి రూపాయి పోగు చేసుకొని ఇల్లు కట్టుకున్నామని చెబుతున్నారు. మూసీ వెంట ఉన్నది అందరం లేబర్లమేనని, తమను తీసుకొని ఎక్కడో వేస్తే ఏం చేసుకొని బతకాలని ప్రశ్నిస్తున్నారు. డబుల్ బెడ్రూం అందజేసే ప్రక్రియకు నెలల తరబడి సమయం పడుతుందని, అప్పటి వరకు తాము ఎక్కడ ఉండాలి, ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఇన్నేండ్లలో ఎప్పుడు ఇలాంటి మనసులేని సీఎంను చూడలేదని వాపోతున్నారు. రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయని హెచ్చరిస్తున్నారు.

ఏ మతం వారైనా గృహ హింస చట్టం అందరికీ ఒక్కటే: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: గృహ హింస చట్టం 2005 మహిళలను రక్షించేందుకు ఉద్దేశించింది. ఇది ఏ మతం వారికైనా, ఏ సామాజిక వర్గానికి చెందిన వారికైనా ఒక్కటేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మహిళలకు వర్తించే ఓ సివిల్ కోడ్ అని పేర్కొంది. న్యాయమూర్తులు బి.వి.నాగరత్న, ఎన్.కోటీశ్వర్ సింగ్ తో కూడిన ధర్మాసనం రాజ్యాంగపరంగా మహిళలందరికీ రక్షణ కల్పించే చట్టం అని పేర్కొంది. తనకు భరణం, పరిహారం ఇచ్చే విషయంలో కర్నాటక హై కోర్టు ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ ఓ మహిళ అప్పీల్ చేసుకోగా అత్యున్నత న్యాయస్థానం ఈ విధంగా పేర్కొంది.

బాలిస్టిక్, క్రూయిజ్ మిస్సైల్లు వాడితే.. ఆ దేశాలపై అణుదాడి చేస్తాం..

-కొత్త అణు సిద్ధాంతం ప్రకటించిన పుతిన్

మాస్కో సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అణ్వాయుధాల వాడకం విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొత్త సిద్ధాంతాన్ని ప్రకటించారు. ఏ సమయంలో ఎప్పుడు, ఎందుకు అణ్వాయుధం వాడుతామో ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ అణ్వాయుధ రహిత దేశం నుంచి తమపై దాడి జరిగితే, ఆ దాడికి అణ్వాయుధ దేశం మద్దతు ఇస్తే, దాన్ని సంయుక్త దాడిగా పరిగణిస్తామని, ఆ సందర్భంలో తాము అణ్వాయుధాన్ని వాడనున్నట్లు పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్ అణ్వాయుధ రహిత దేశమని, ఒకవేళ ఆ దేశం కనుక అణు దాడిలో పాల్గొంటే, దానిపై న్యూక్లియర్ వెపన్ ప్రయోగించే అవకాశాలు ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. పశ్చిమ దేశాలు అందిస్తున్న లాంగ్ రేంజ్ మిస్సైళ్లను ఒకవేళ ఉక్రెయిన్ వాడితే, అప్పుడు ఆ దేశంపై అణు బాంబుతో దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. బుధవారం నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్ ఉన్నతాధికారులతో చర్చించిన ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఒకవేళ రష్యాపై భారీ స్థాయిలో మిస్సైల్ లేదా వైమానిక దాడి జరిగితే, దాని గురించి సమగ్రమైన సమాచారం అందితే, అప్పుడు అణ్వాయుధాన్ని వాడుతామని అన్నారు. రష్యాతో పాటు మిత్రదేశమైన బెలారస్‌పై కూడా దాడి జరిగితే తిప్పికొడుతామన్నారు. శత్రు దేశాలు ఒకవేళ బాలిస్టిక్ లేదా క్రూయిజ్ మిస్సైళ్ల, లేదా వ్యూహాత్మక వైమానిక దాడి, డ్రోన్లను వినియోగించినా.. ఆ దేశాలపై అణ్వాయుధాలతో అటాక్ చేయనున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే తాము ప్రకటించిన కొత్త అణు సిద్ధాంతం ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందన్న విషయాన్ని మాత్రం పుతిన్ స్పష్టం చేయలేదు.

టీటీడీ ఈవోను కలిసిన నందిని మిల్క్ ప్రతినిధులు

తిరుపతి, సెప్టెంబర్ 26 : కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (నందిని డైరీ) ప్రతినిధులు గురువారం టీటీడీ ఈవో(ఆఇ ఇూ) జె.శ్యామలరావును మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో కేఎంఎఫ్ ప్రతినిధులు నందిని డైరీ ఉత్పత్తులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా వివరించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో గౌతమి, కేఎంఎఫ్ ఎండి ఎంకె జగదీష్, డైరెక్టర్లు రఘునందన్, రాజశేఖర్ మూర్తి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడినట్లు తేలడంతో ఈ అంశం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. లడ్డూ తయారికి ఉపయోగించే నెయ్యిని టెండర్ ప్రక్రియ ద్వారా పలు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. కర్ణాటకకు చెందిన నందిని డైరీ కూడా తిరుమలకు నెయ్యిని సరఫరా చేస్తుంది.

ఈ సమయంలో నందిని డైరీ ప్రతినిధులు తిరుమల అధికారులను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తిరుమలకు స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేస్తున్న తమ డైరీకి మరి కొన్ని టన్నుల నెయ్యి సరఫరాకు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా టీటీడీని కోరినట్లు సమాచారం .

ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల భూ కుంభకోణం

-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ 0-;ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల భూ కుంభకోణం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి తన అన్నదమ్ములకు వేల కోట్లు దోచిపెట్టేందుకు ఈ భూమాయ కుట్ర చేస్తున్నాడంటూ విమర్శించారు. హైదరాబాద్ ఫార్మాసిటీ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలనే కాకుండా.. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని కూడా మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వానికి శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ ఫార్మాసిటీని రద్దు చేసి రైతులకు భూమిని తిరిగి ఇస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మా సిటీని రద్దుచేస్తున్నామని, ఆ స్థానంలో ఫార్మా విలేజీలు, ఫార్మా క్లస్టర్లు ఏర్పాటుచేస్తామని అసెంబ్లీతోపాటు అనేక వేదికలపై ప్రకటించిందని గుర్తుచేశారు. ఫార్మాసిటీ రద్దు విషయంలో మాయ మాటలతో మభ్యపెట్టి, అనేక ఆర్థిక అవకతవకలకు, భూదందాలకు తెర లేపుతోందని విమర్శించారు. ఇదే హైదరాబాద్ ఫార్మాసిటీని పేరు మార్చి ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ సిటీ అని రకరకాల కొత్త పేర్లను తెరపైకి తెచ్చి అతి పెద్ద అవినీతి కుంభకోణానికి కాంగ్రెస్ సర్కార్ స్కెచ్ వేసిందని మండిపడ్డారు. సర్కార్ చేస్తున్న ఈ మాయాజాలం రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే అర్థమైపోయిందని కెటిఆర్ స్పష్టం చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును, న్యాయమూర్తులను కోర్టులో సమర్పించే ఆఫిడవిట్ లేదా వినిపించే వాదనల ద్వారా మోసం చేయడానికి ప్రయత్నిస్తే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. అలాగే ఈ అవినీతి కాంగ్రెస్ సర్కారుకు ప్రజాకోర్టులో కూడా శిక్ష తప్పదని కెటిఆర్ హెచ్చరించారు.

డీజే శబ్దాలు శృతి మించుతున్నాయి.. కట్టడి చేయాల్సిందే.. : హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : డీజే శబ్దాలు శృతిమించి పోతున్నాయని.. వాటిని కట్టడి చేయాల్సి ఉందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. మతపరమైన ర్యాలీల్లో డీజేపీలు, టపాసుల వినియోగంపై ఆయన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు హాజరయ్యారు. అలాగే రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే రాజాసింగ్ తో పాటు ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. డీజే శబ్దాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.

డీజేలతో నివాసాల్లో వృద్ధులు ఇబ్బందులుపడుతున్నారని.. గుండె అదురుతుందని ఆందోళన చెందుతున్నారన్నారు. రానురాను డీజే శబ్దాలు శృతి మించిపోతున్నాయని.. గణేశ్ ఉత్సవాలతో పాటు మిలాద్ ఉన్ నబీ సమయంలోనూ డీజేలతో నృత్యాలు విపరీతమయ్యాయన్నారు. పబ్‌లలో నృత్యాలు చేసినట్లు ర్యాలీల్లో చేస్తున్నానన్నారు. ఈ డీజేలను నియంత్రించకపోతే ఆరోగ్యాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఆరోగ్య సమస్యలతో పాటు భద్రతకు సైతం ముప్పు ఉందన్నారు. డీజే శబ్దాలను కట్టడి చేయాలని అనేక సంఘాలు ఫిర్యాదు చేశాయన్నారు. ఈ క్రమం లోనే అందరి అభిప్రాయాలను తీసుకు నేందుకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశామని.. అందుకే అన్ని వర్గాలను సమావేశానికి ఆహ్వానిం చామన్నారు. అందరి అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని.. ఆ తర్వాత సర్కారు చర్యలు తీసుకుంటుందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

ప్రజా కళలు వర్ధిల్లాలి ! ప్రజా సాహిత్యం వర్ధిల్లాలి !

ఆహ్వానము

మంజీరా రచయితల సంఘం

3రవ వార్షికోత్సవం

తేది : 29-09-2024, ఆదివారం
స్థలం : విపంచి ఆడిటోరియం, సిద్దిపేట.
ప్రారంభ సభ : ఉ॥ 10.00 గం॥లకు

అధ్యక్షత : శ్రీ కె. రంగాచారి మరసం అధ్యక్షులు
ముఖ్య అతిథి : శ్రీ తన్నీరు హరీష్‌రావు శాసన సభ్యులు, సిద్దిపేట
ప్రారంభోపన్యాసం : శ్రీ కె. శ్రీనివాస్ ప్రముఖ సాహితీ వేత్త, ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు
విశిష్ట అతిథి : శ్రీ కె. శివారెడ్డి ప్రఖ్యాత కవి, సరస్వతీ సమ్మాన్ అవార్డ్ గ్రహీత
ఆత్మీయ అతిథులు : శ్రీ రసమయి బాలకిషన్ ప్రముఖ గాయకుడు, మాజీ ఎమ్మెల్యే
: శ్రీదేవి ప్రసాద్ Ex. T.N.G.O's అధ్యక్షులు
: శ్రీ కె. విరాహత్ అలీ T.U.W.J.I.J.U. రాష్ట్ర అధ్యక్షులు
కార్యదర్శి నివేదిక : శ్రీ సిద్ధంకి యాదగిరి మరసం ప్రధాన కార్యదర్శి
ఆత్మీయ సందేశాలు : శ్రీ జి. తిరుపతి రెడ్డి T.P.T.F.
శ్రీ జి. పాపయ్య T.J.A.C
శ్రీ గ్యాదరి పరమేశ్వర్ T.N.G.O's సంఘం అధ్యక్షులు
శ్రీ నాళేశ్వరం శంకరం తెలంగాణ రచయితల సంఘం

మరసం కవుల కవితా సంకలనం
" జోడు పాటలు "
ఆవిష్కరణ

భోజన విరామం

మ॥ 2.00 గం॥లకు
రెండవ సభ
దాశరథి, ఆరుద్ర, బిరుదురాజు రామరాజుల శతజయంతి సందర్భం

అధ్యక్షత : శ్రీ తైదల అంజయ్య ప్రముఖ కవి
అంశం : ఆరుద్ర సాహితీ స్ఫూర్తి
వక్త : డా॥ శ్రీ నందిని సిధారెడ్డి ప్రఖ్యాత కవి
అంశం : బిరుదురాజు రామరాజు పరిశోధనలు, సాహిత్యం
వక్త : డా॥ ప్రొ॥ శ్రీ కాశీం ప్రముఖ రచయిత, విమర్శకులు
అంశం : దాశరథి కవితా చైతన్యం
వక్త : శ్రీ దేశపతి శ్రీనివాస్ ప్రముఖ గాయకుడు, కవి, MLC

కవి సమ్మేళనం
సా॥ 5.00 గం॥లకు
నిర్వాహణ : పాన్నాల బాలయ్య, తోట అశోక్, అలాజీపూర్ శ్రీనివాస్

పాల్గొనే కవులు :
నందిని సిధారెడ్డి, దేశపతి శ్రీనివాస్, కందుకూరి శ్రీరాములు, కొమురవెల్లి అంజయ్య, కె. రంగాచారి, పప్పుల రాజిరెడ్డి, మోతుకూరి అశోక్ కుమార్, అహ్మద్, తైదల అంజయ్య, వేముగంటి మురళీకృష్ణ, మహమూద్ పాషా, పాన్నాల బాలయ్య, నాళేశ్వరం శంకరం, వారాల ఆనంద్, కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, చమన్ సింగ్, యన్. భగవాన్ రెడ్డి, చిలుముల శ్రీనివాస్, తోట అశోక్, గుండం మోహన్‌రెడ్డి, బుచ్చి రాజం రెడ్డి, గంభీరావుపేట యాదగిరి, ఘనపురం దేవేందర్, అహోబిలం ప్రభాకర్, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, చెన్న రాజు, కళ్లెం లక్ష్మణ్, పిట్టల మధు, వి. శంకర్, బెల్లంకొండ సంపత్ కుమార్, వనపట్ల సుబ్బయ్య, కొమ్ము బద్దిరాజు, సిద్దెంకి యాదగిరి, బోరెడ్డి మధుసూదన్ రెడ్డి
షేక్ బాబా, అక్కాలం సత్తయ్య, జహంగీర్ కళాబృందాలచే పాటలు

అందరూ ఆహ్వానితులే...! - మరసం

ప్రపంచ శాంతికి ఊతం ఇస్తున్న పర్యాటకం

(27 సెప్టెంబర్ 'ప్రపంచ పర్యాటక దినం' సందర్భంగా)

ప్రపంచ పర్యాటక రంగానికి ఊతం ఇవ్వడానికి 27 సెప్టెంబర్ 1970న తీసుకున్న తీర్మానం ప్రకారం అంతర్జాతీయ టూరిజం సమాజం 'ఐరాస వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్, యుయన్‌డబ్ల్యూటిఓ'ను ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించడంతో ప్రతి ఏట 27 సెప్టెంబర్‌న ప్రపంచ దేశాలు 'ప్రపంచ పర్యాటక దినం (వరల్డ్ టూరిజం డే)' పాటించుట 1980 నుంచి ఆనవాయితీగా మారింది. పర్యాటకంతో ప్రపంచ దేశాల, ప్రాంతాల ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, సామాజిక, ఉద్యోగ ఉపాధుల విలువలు ప్రభావితం అవుతాయనే అవగాహనను కల్పించేందుకు 'ప్రపంచ పర్యాటక దినం' వేదికలను వినియోగిస్తారు. 1997 నుంచి 'వరల్డ్ టూరిజం డే' వేడుకలను ఒక్కోదేశంలో నిర్వహిస్తూ, టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 10 మంది ఉద్యోగుల్లో ఒక్కరు పర్యాటకరంగానికి సంబంధించిన ఉద్యోగాల్లోనే ఉన్నారని అంచనా.

ప్రపంచ పర్యాటక దినం - 2024 థీమ్:

సృజనశీల వినూత్న భావనలు, డిజిటల్ విప్లవ ఫలాలతో టూరిజం పరిశ్రమ రూపు రేఖలు ఆసాంతం మారిపోయాయి. వరుస విపత్తులతో అభివృద్ధి చెందిన, చెందుతున్న ప్రపంచ దేశాల సామాజిక, ఆర్థికరంగాలు కుదేలై చితికి పోయాయి.

కరోనా విపత్తు వల్ల ప్రపంచ టూరిజం 4 ట్రిలియన్లు నష్టపోయిందని అంచనా వేశారు. పర్యాటక పరిశ్రమలోని మిలియన్ల ఉద్యోగాలను కరోనా మింగేసింది. విపత్తు మబ్బులు పూర్తి తొలగిన వేళ నేడు ప్రపంచ పర్యాటకం కొత్త పుంతలు తొక్కుతున్నది. ఈ ఏడాది ప్రపంచ పర్యాటక దినం-2024 నినాదంగా "పర్యాటకం - ప్రపంచ శాంతి (టూరిజమ్ అండ్ పీస్)" అనే థీమ్ తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. 'ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030'లో ప్రముఖమైన పేదరిక నిర్మూలన, ఆకలిని అంతం చేయడం, లింగ సమానత్వం, ఆర్థిక ప్రగతి లాంటివి సాధించడానికి పర్యాటకరంగం కూడా ఎంతగానో దోహదపడుతుందని గమనించాలి.

పర్యాటక పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి:

ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంగా పర్యాటకానికి పేరుంది. గత కొన్ని ఏండ్లుగా ప్రపంచ పర్యాటకం అనేక రేట్లు పెరగడం, ఆధునిక హంగులు తొడగడం చూశాం. 1950లో అంతర్జాతీయ పర్యాటకులు 5 మిలియన్లు (2 బిలియన్ల డాలర్ల రెవెన్యూ) నమోదు కాగా, 2019లో 1.3 బిలియన్ల (1,260 ట్రిలియన్ డాలర్ల రెవెన్యూ) వరకు పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. గ్లోబల్ డిజిపీలో పర్యాటక పరిశ్రమ 10 శాతంగా ఉందని అంటున్నారు. ప్రతి ఏట ప్రపంచ పర్యాటకాభివృద్ధి 3 శాతం పెరగాలని లక్ష్యం చేసుకున్నారు. పర్యాటక పరిశ్రమ ఊపులో ఉన్న భారత్‌లో దేశ జిడిపీలో 9.2 శాతంగా ఉంటూ అతి వేగంగా విస్తరిస్తోంది. దేశ పర్యాటక పరిశ్రమలో 43 మిలియన్ల ఉద్యోగులు పని చేస్తూ, ప్రతి ఏట 10 మిలియన్లకు పైగా విదేశీ పర్యాటకులతో దినదినాభివృద్ధి చెందుతోంది. దేశవ్యాప్తంగా ఉత్తర భారతం నుంచి దక్షిణం వరకు వెలసిన విలక్షణ జన జాతులు, విభిన్న సంస్కృతులు, వారసత్వ సంపదలు, ప్రకృతి పరిచిన అందాల విందులు, పుణ్య తీర్థయాత్రలు, అద్భుత కట్టడాల రమణీయతలు, పర్యాటకంతో ప్రపంచ శాంతి, సోదర భావం, సాంస్కృతిక వినిమయం, పరమత సహనం లాంటి ముఖ్య అంశాలు సిద్ధిస్తాయి.

దేశీయ పర్యాటకం:

ఇండియాలోని యూపీ (అయోధ్య), కేరళ, ఉత్తరాఖండ్, హిమాచల్ లాంటి రాష్ట్రాలు పర్యాటకం మీదనే అధికంగా ఆధారపడి ఉన్నాయి. అంతర్జాతీయ విమానాయాన రంగంతో మె?దలు అతి చిన్న గ్రామీణ బడుగు కుటుంబాల వరకు అందరినీ అక్కున చేర్చుకొని పర్యాటకులకు ఆహ్లాదాన్ని, స్థానికులను ఉపాధులను ప్రసాదిస్తున్న పర్యాటక పరిశ్రమ మళ్ళీ తేరుకొని, పుంజుకొని మిలియన్ల కుటుంబాల్లో నవ్వుల పువ్వులు పూయించాలని కోరుకుందాం. ప్రతి ఒక్కరం జీవితంలో తరుచుగా పర్యాటక ప్రణాళికలు వేసుకొని, పర్యాటకుడిగా ఆనందానుభూతులు పొందుతూ, పలువురికి ఉద్యోగ ఉపాధుల కల్పనలో పరోక్షంగా దోహదపడదాం.

విశ్వ రహస్యాలు, దర్శనీయ స్థలాలు, ప్రకృతి అందాలు తెలుసుకునేందుకు ప్రయాణాలకు సిద్ధం అవుదాం.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

తల్లిపాల ప్రాధాన్యతపై 28,29 తేదీల్లో నాలుగవ అంతర్జాతీయ సదస్సు

హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తల్లిపాలు యొక్క ప్రాధాన్యతపై ఈనెల 28 29 తేదీల్లో నాలుగవ అంతర్జాతీయ దక్షణాసియ లంబ్కన్ 2024సదస్సును హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్నట్లు సదస్సు నిర్వాహకులు డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ దుర్గ భవాని తెలిపారు బుధవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ హైదరాబాద్లోని ఎనిమిది ప్రముఖ వైద్యశాలల్లో ఈ వర్క్ షాప్ లను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సదస్సుకు దేశ విదేశాలనుండి ప్రముఖ వైద్య నిపుణులు బెస్ట్ ఫీడింగ్ లో వచ్చే సాధకబాధకలు ఈ వర్క్ షాప్ లో వివరిస్తారన్నారు. తల్లి అలాగే తల్లి ప్రాముఖ్యతను ఇందులో వివరించడం జరుగుతుందని వారు తెలిపారు తల్లి గురించి తెలుసుకొనే వారందరూ ఈ వర్క్ షాప్ కు హాజరు కావచ్చు అని వారు పేర్కొన్నారు. దాత్రి తల్లిపాల నిధి ఆధ్వర్యంలో ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నారు. "డబ్బా పాలు వద్దు.. తల్లిపాలు ముద్దు" అన్న నినాదంతో ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వందకు మందికి గాను 40 మంది మాత్రమే పిల్లలు పాలు తాగుతున్నారన్నారని పరిశోదనలు తెలుపుతున్నయన్నారు. అందుకు ప్రధాన కారణం సిజేరియన్స్ రేటు పెరగడమే అని వారు పేర్కొన్నారు బిడ్డలకు పాలు ఇవ్వకుండా ఆఫీసులకు ,పనులకు వెళ్లిపోవడం మూలంగా పిల్లకు సరైన పోషకాలు అందకుండా వారు నష్ట పోతున్నారని వారు తెలిపారు. భారతదేశంలో కేవలం 54 శాతం మంది శిషులు మాత్రమే ముందస్తుగా తల్లిపాలను తాగుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని వారు తెలిపారు. ఈ గణంకాలు మన దేశ జనాభాలోని బాగా చదువుకున్న వర్గాలకు కూడా తల్లిపాలు మరియు చనుపాలు ఇవ్వడం గురించి పూర్తిగా తెలియకపోవడమే అన్నారు. తల్లి పాలలో పోషకాహారం సమృద్ధిగా ఉంటుందని మరియు బాల్యంలో వచ్చే సంవత్సరాల్లో సంక్రమించే అనేక వ్యాధులకు వ్యతిరేకంగా సాధ్యమైనంత ఉన్నతమైన టీకాగా తల్లిపాలు పనిచేస్తుందని పరిశోధనలో వెల్లడైన్నన్నారు. నుషేన హెల్త్ ఫౌండేషన్, దాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్, బాగస్వామం మరియు ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, రిషి హుడ్ యునివర్సిటి ,నేషనల్ ఫోరం యూనివర్సిటీ నేషనల్ నియోనాటాలజీ ఫోరం తెలంగాణ స్టేట్ చాప్టర్ పలు సంస్థల మద్దతుతో ఈ సదస్సును పీడియాట్రిక్ అకాడమీ ఆఫ్ తెలంగాణ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

వియత్నాం దేశాధ్యక్షుడు, అధికార పార్టీ ప్రధాన కార్యదర్శి తూ లాం తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భేటీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 : ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ 'సమ్మిట్ ఆఫ్ ఫ్యూచర్' సమావేశాల నేపథ్యంలో మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వియత్నాం దేశ అధ్యక్షుడు, అధికార పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తూ లాం తో ఈ నెల 23న సమావేశమయ్యారు.

తూ లాం చేపట్టిన అదనపు పదవీ బాధ్యతలకు అభినందనలు తెలిపిన మోదీ, భారత్ వియత్నాంల మైత్రీ బంధం బలోపేతానికి ఉమ్మడి కృషి కొనసాగలదని ఆకాంక్షించారు.

ఈ నెల ప్రారంభంలో వియత్నాం లో సంభవించిన 'యాగి' తుపాను వల్ల కలిగిన అపార నష్టం పట్ల మోదీ సానుభూతి తెలిపగా, 'ఆపరేషన్ సద్భావ్' ద్వారా సరైన సమయానికి భారత్ అందించిన అత్యవసర మానవతా సహాయానికి అధ్యక్షుడు తూ లాం కృతజ్ఞతలు తెలియచేశారు.

పరస్పర విశ్వాసం, అవగాహన, పరస్పర ఆసక్తికర అంశాలు పునాదిగా ఇరుదేశాల మధ్య సంప్రదాయ, సాంస్కృతిక బంధాలు, పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్య ప్రాముఖ్యాన్ని ఇరువురు నేతలు గుర్తు చేసుకున్నారు. ఆగస్టులో వియత్నాం ప్రధానమంత్రి ఫామ్ మిన్ చిన్ భారత్ రాకను గుర్తు చేసిన మోదీ, రెండు దేశాల మధ్య పరస్పర సహకారం, సంపూర్ణ వ్యూహాత్మక భాగస్వామ్యాలని ముందుకు తీసుకువెళ్ళేందుకు తీసుకోవలసిన చర్యల గురించి తూ లాం తో చర్చించారు. ఇండో-పసిఫిక్ సహా అనేక ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలను చర్చించిన ఇరువురు నేతలూ, అంతర్జాతీయ వేదికలపై అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉమ్మడి ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించారు.

మొబైల్ - ఎలక్ట్రానిక్స్ రంగంలో రిపేరబిలిటి ఇండెక్స్ సంబంధిత ఫ్రేమ్ వర్క్ రూపకల్పనకో సంఘాన్ని నియమించిన కేంద్రం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 : మరమ్మతు యోగ్యతా సూచి (రిపేరబిలిటి ఇండెక్స్) కోసం ఒక పటిష్ట ఫ్రేమ్‌వర్క్ ను సిఫారసు చేయడం, వినియోగదారులకు సాధికారితను అందించడం, సాంకేతిక పరిశ్రమలో దీర్ఘకాలం పాటు కొనసాగే విధానాలను ప్రోత్సహించడానికి వినియోగదారులు వ్యవహారాల విభాగం (డిఒసిఎ) ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి డిఒసిఎ అదనపు కార్యదర్శి శ్రీ భరత్ ఖేడా అధ్యక్షత వహిస్తారు. రిపేరబిలిటి ఇండెక్స్ ను రూపొందించడం ద్వారా వినియోగదారులకు వారు ఉపయోగించే ఉత్పాదనల సంబంధిత మరమ్మతు సమాచారంలో అధికతమ పారదర్శకత్వాన్ని అందించడంతో పాటు మరింత ఎక్కువ కాలం మనుగడలో ఉండే సాంకేతిక పరిశ్రమను పెంచి పోషించాలన్నదే డిఒసిఎ ఆశయం.

వినియోగదారు హక్కులను, సుస్థిరతను ప్రోత్సహించే దిశ లో కీలక నిర్ణయాన్ని తీసుకొంటూ మొబైల్, ఎలక్ట్రానిక్స్ రంగంలో మరమ్మతు సంబంధిత హక్కు పై జాతీయ కార్యశాలను గత ఆగస్టు 29న నిర్వహించారు. ఈ కార్యశాల రిపేరబిలిటి ఇండెక్స్ కు దోహదం చేసే అంశాల మదింపునకు ఉద్దేశించిన ఫ్రేమ్‌వర్క్ పై ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు కృషి చేయడానికి, ఉత్పాదన రూపురేఖలలో దీర్ఘకాలిక త్వాన్ని ప్రోత్సహించడానికి, మరమ్మ తు సంబంధిత సమాచారాన్ని పొందడంలో ప్రజాస్వామ్యీకరణకు, ఇంకా ఉత్పాదనల తయారీని ఆవిష్కరించిన తరువాత సైతం విడి భాగాల లభ్యతకు వీలు కల్పించడానికి సంబంధిత వర్గాలన్నిటిని ఒక చోటుకు చేర్చింది.

మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ కు గిరాకీ అమిత వేగంగా పెరుగుతుంటుందని, ఈ రంగంలో ఉత్పాదనలకు జీవన కాలం చాలా తక్కువగా ఉంటుందన్న భావన ఉంది. కార్యశాలలో జరిగిన చర్చోపచర్చలలో రిపేరబిలిటి ఇండెక్స్ తాలూకు ఫ్రేమ్‌వర్క్ కు ఆయా ఉత్పాదనల మరమ్మతు యోగ్యతను గురించిన ముఖ్య సమాచారాన్ని వినియోగదారులకు అందించడంతో పాటు విడిభాగాలు నిరంతరాయంగా లభ్యమయ్యేటట్టు చూడడమే ధ్యేయంగా ఉండాలన్న అంశంపై విస్తృత స్థాయి ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఇది వినియోగదారులు అన్నిటినీ తెలుసుకొని ఆ తరువాతనే ఆ యా ఉత్పాదనల కొనుగోలు విషయంలో తగిన నిర్ణయాలను తీసుకో గలుగుతారన్న అభిప్రాయానికి దారితీసింది.

రిపేరబిలిటి ఇండెక్స్ వినియోగదారుల ప్రయోజనాలపై దృష్టి పెట్టేదిగా ఉండాలి. ఇది వినియోగదారులు ఒక ఉత్పాదనకు సంబంధించిన మరమ్మతు యోగ్యత పట్ల కలిగే అవగాహన ఆధారంగా ఒక నిర్ణయాన్ని తీసుకోగలుగుతారని సూచిస్తోందన్న మాట. పైపెచ్చు, ఈ ఇండెక్స్ ఒక ఉత్పాదన తాలూకు మరమ్మత్తు యోగ్యతను ఏ విధంగా అంచనా కట్టాలో ప్రామాణికీకరిస్తుంది. దీనితో రిపేరబిలిటి ఇండెక్సింగ్ సాయంతో వినియోగదారులు వివిధ ఉత్పాదనలను ఇట్టే పోల్చుకోవడం సాధ్యపడుతుంది. అంతేకాకుండా మొబైల్, ఎలక్ట్రానిక్స్ ఉత్పాదనలలో సూక్ష్మాలను ఎరిగి మరీ నిర్ణయాలు తీసుకోగలిగే వ్యవస్థ (ఇకోసిస్టమ్) రూపుదాల్చగలదు.

మరమ్మతు యోగ్యత తాలూకు మదింపును ప్రామాణికీకరించడం ద్వారా సదరు ఇండెక్స్, ఉత్పాదనలను వినియోగదారులు సులభంగా పోల్చుకొని ఆయా ఉత్పాదనల యుక్తాయుక్త వినియోగంతో తులతూగే ఐచ్ఛికాలను ఎంపిక చేసుకొనేందుకు తగిన వ్యవస్థను ఏర్పరచ గలుగుతుంది. ఈ ప్రకారంగా, మరమ్మతుకు అనువైన స్థితిని సృష్టించడం అంటే అది తక్కువ ఖర్చులో మరమ్మతు ఐచ్ఛికాల ప్రాప్తికి పూచీ పడడం ఒక్కటే కాకుండా ఉత్పాదనల మరమ్మతులో సమాచారం పరంగా ఎలాంటి అంతరాలకు తావు ఇవ్వకుండా వినియోగదారు సంతృప్తిని మెరుగు పరచనూ గలుగుతుంది.

పైన ప్రస్తావించిన అవసరాలను లెక్క లోకి తీసుకొని సంఘం విధానాలు/నియమాలు/మార్గదర్శకాలతో కూడిన ఒక ఫ్రేమ్‌వర్క్ ను సిఫారసు చేస్తుందని భావిస్తున్నారు. ఈ ఫ్రేమ్ వర్క్ మరమ్మతు యోగ్యత తో పాటు రిపేరబిలిటి ఇండెక్స్ ను వర్తమాన క్రమబద్ధీకరణ నిబంధనలకు తులతూగే విధంగా ఉంటూ, వినియోగదారులు వారి వద్ద ఉన్న మొబైల్, ఎలక్ట్రానిక్స్ సంబంధిత ఉత్పాదనలను మళ్ళీ మళ్ళీ వినియోగించుకొనేందుకు మొగ్గు చూపే విధంగా కూడా తీర్చి దిద్దుతుంది.

సంఘం సభ్యులలో డిఒసిఎ సంయుక్త కార్యదర్శి శ్రీ అనుపమ్ మిశ్రా; ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (ఓతిఇఐ), ఇంకా ఎమ్ఎస్ఎమ్ఇ ల సీనియర్ ప్రతినిధులు; నేషనల్ టెస్ట్ హౌస్ (ఎన్‌టిహెచ్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆలోక్ కుమార్ శ్రీవాస్తవ; డిఒసిఎ డైరెక్టట్ డాక్టర్ ఎ.బి.ఎస్. శాలిని; ఇండియన్ సెల్యులర్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ చైర్‌మన్ శ్రీ పంకజ్ మొహింద్రూ లు ఉన్నారు. వారితో పాటు పలు కంపెనీల నుంచి మరికొందరు ప్రతినిధులూ ఈ కమిటీలో సభ్యులే. వారిలో శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సీనియర్ డైరెక్టర్, గ్రూప్ లీడర్ శ్రీ రాజ్ శావు; గూగల్ ఇండియా లో ప్రభుత్వ వ్యవహారాలు మరియు ప్లాట్ ఫార్మ్ డ డివైసెస్ పాలసీ అధికారిణి అదితి చతుర్వేది; హెచ్ఎమ్ డి మొబైల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ (ఇండియా రీజన్) అధికారి శ్రీ వాసుదీప్; వినియోగదారు హక్కుల తరపున పోరాడుతున్న కార్యకర్త పుష్ప గిరిమాజీ ఇంకా ఇతర కంపెనీల ప్రతినిధులు కూడా ఉన్నారు. ఈ కమిటీ దేశ స్థితిగతులకు సరిపోలే రిపేరబిలిటి ఇండెక్స్ సంబంధిత ఫ్రేమ్ వర్క్ తో సహా ఒక సమగ్ర నివేదిక ను ఈ ఏడాది నవంబరు 15వ తేదీ కల్లా సమర్పించనుంది.

శ్రీకాకుళాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలి- కలెక్టర్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 26 : శ్రీకాకుళాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఏడు రోడ్ల కూడలి వద్ద ఉమారుద్ర కోటేశ్వర స్వామి ఆలయ వద్ద నాగావళి నదీతీర ప్రాంతంలో పరిశుభ్రత కోసం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, శాసనసభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? నాగావళి, వంశధార నదుల పరిశుభ్రత పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. నగరంలోని అన్ని ప్రాంతాల నుండి వచ్చే మురుగు నీటిని ఒకే ప్రాంతానికి చేర్చి దానిని శుభ్రపరచి నదిలో వదిలే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

ఇందుకు నిదులు, భూమిని కూడా కేటాయించినట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల నుండి సేకరించిన చెత్తను రివర్ వ్యూ పార్క్ దగ్గరలో డంప్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు వినియోగించే కొబ్బరి బొండాలు, డైపర్స్, షాంపూ ప్యాకెట్లు, తదితరమైన వ్యర్థ పదార్థాలు నదీ తీర ప్రాంతంలో వేయరాదని, వ్యర్థాలను ఇంటి వద్దే వుండనిస్తే పారిశుధ్యం కార్మికులు వచ్చి తీసుకెళ్తారన్నారు. సేకరించిన చెత్తను విశాఖపట్నంలో గల వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ కు తరలిస్తామన్నారు. రోడ్లపైన, కాలువల్లో చెత్త వేస్తున్నారని, ప్రజలు గమనించి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు సహకరించి క్లీన్ అండ్ గ్రీన్ లో మంచి ర్యాంకు సాదించాలన్నారు. స్వచ్ఛత హి సేవా ఒక్క శ్రీకాకుళంలోనే కాదు జిల్లా అంతటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2వ తేదీ వరకు ఉంటుందని, ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ? నదులు దైవాలతో సమానమని శ్రీకాకుళం జిల్లాలో ఉన్న నాగావళి, వంశధార నదుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. దేశంలో స్వచ్ఛ నగరాల జాబితాలో శ్రీకాకుళం ఉండాలనేది లక్ష్యమన్నారు. శ్రీకాకుళం నగరంలో నాగావళి నది ప్రవహించే ఒడ్డున సుందరమైన పార్కులు, చక్కని రహదారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యర్థ పదార్థాలు నదిలో ఎవరూ వేయొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరం నుండి వచ్చే మురుగునీరు శుభ్రపరచి నాగావళి నదిలోకి విడిచిపెట్టే కార్యక్రమానికి సంబంధించి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. నదీ పరివాహక ప్రాంతాను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. నగరంలోని మిర్తి బట్టి పనులను పున:ప్రారంభిస్తామన్నారు. నదీ పరివాహక ప్రాంతం ప్రక్క నుండి ఒక రోడ్డు ఏర్పాటు చేసి నగరవాసులు నడచుకోడానికి, సైక్లింగ్, చిన్న, చిన్న వాహనాలను డైవర్ట్ చేయవచ్చని అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడమైనదని, నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు నగర ప్రజలంతా తమ వంతు సహాయ సహకారాలు అందించి స్వచ్ఛత నగరానికి మంచి ర్యాంకు రావడానికి అందరూ సహకరించాలని కోరారు.

జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ? చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తలను వేరు చేసి ఇంటి వద్దే ఉంచితే పారిశుధ్య కార్మికులు వచ్చిన తర్వాత వారికి అందజేయాలన్నారు. మన ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. శుభ్రంగాను, ఆరోగ్యకంగా ఉంటుందని పేర్కొన్నారు. పోలీసు స్టేషన్ లో కూడా పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించడమైనదని, పోలీసు స్టేషన్లే కాకుండా పరిసరాలను శుభ్రపరచు కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నిత్య జీవితంలో పరిశుభ్రతను ఒక భాగంగా చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

అనంతరం పార్కులో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మొక్కలు నాటి పెయింటింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. మీనాక్షి, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి బి. తారక ప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బి.కరుణ శ్రీ, రిటైర్డ్ ఆర్డీఓ పిఎంజి బాబు, ఇతర అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, తదితరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

2029లో రాష్ట్రంలో అధికారం మాదే- షర్మిల

అమరావతి, సెప్టెంబర్ 26 : 2029లో రాష్ట్రంలో అధికారం తమదేనని ఏపీసీసీ చీఫ్ షర్మిల అన్నారు. బీజేపీతో బాబు, పవన్ లు సక్రమ పొత్తు పెట్టుకుంటే జగన్ అక్రమ పొత్తు పెట్టుకుని, మోడీకి గులాం గిరి చేస్తున్నారని విమర్శించారు. స్వార్థ ప్రయోజనాల కోసం తాపత్రయ పడుతున్న వీరికి ప్రత్యామ్నాయం కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 2029లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పిన ఆమె ఇప్పటివరకు ఆటుపోట్లు ఎదుర్కొన్న ఇక అద్భుతాలు చేద్దామంటూ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో మరింత బలపడి రాజకీయంగా ఎదగాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. విజయవాడలోని ఓ ఫంక్షన్ హాల్ లో గురువారం ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్యం ఠాగూర్, ఏపీసీసీ చీఫ్ షర్మిల అధ్యక్షతన రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. తాను రాజకీయాల్లో అడుగు పెడతానని ఏ రోజు అనుకోలేదని, కానీ పరిస్థితులు ఈ రోజుకి తీసుకొచ్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆనాడు వైయస్ రెడ్డి కాంగ్రెస్ ను విలీనం చేసి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కి ముఖ్యమంత్రి అయ్యారని, తన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశానన్నారు. తాను ఏ పదవి ఆశించకుండా పార్టీలోకి వచ్చానని చెప్పారు. ఏపీలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాల్సి ఉందన్న ఆమె తన అవసరం ఇక్కడే ఉందన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాలని వైఎస్ఆర్ కోరిక అన్నారు. ఈ దేశానికి రాహుల్ ప్రధాని అవ్వాల్సిన అవసరం ఉందని, తనకు ముఖ్యమంత్రి అవ్వాలని కోరిక లేదని, రాహుల్ ప్రధాని అవ్వాలి.. అదే తన లక్ష్యమన్నారు. రాహుల్ ప్రధాని అయితేనే ఏపీకి హోదాతో విభజన సమస్యలన్నీనెరవేరతాయన్నారు.

మన ముందు ఉన్న అత్యంత పెద్ద లక్ష్యాన్ని చేరుకునేందుకు కాంగ్రెస్ పార్టీలోని ప్రతి నేత పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ 5 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు చేయొచ్చని, పార్టీని బలోపేతం చేసి రాజకీయంగా ఎదగాలన్నారు. బూత్ లెవల్ నుంచి పార్టీ పునర్ నిర్మాణం జరగాలని, ప్రతి బూత్ కి 20మంది కార్యకర్తలు ఉండాలన్నారు. బూత్ లెవల్ కార్యకర్తలు ఉంటే ఒక పెద్ద ఫోర్స్ తయారవుతుందన్నారు. పాత, కొత్త నాయకులను అందరినీ కలుపుకొని వెళ్ళాలని చెప్పారు. ఇప్పుడున్న వైసీపీ క్యాడర్.. ఒకప్పుడు కాంగ్రెస్ క్యాడర్ అని తెలిపారు. మొన్న జరిగిన ఎన్నికల్లో జగన్ మీద ఉన్న వ్యతిరేకత చంద్రబాబుకి ఓట్లు పడ్డాయని, బాబు మీద ఉన్న వ్యతిరేకత జగన్ కి పడ్డాయన్నారు.

చంద్రబాబు వద్దు అనుకున్న వాళ్ళ ఓట్ల శాతం 38శాతం ఉందన్నారు. అన్ని పార్టీల నుంచి పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా చూసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు మనం ఛాలెంజ్ గా తీసుకోవాలని, కాంగ్రెస్ చాలా చోట్ల సీట్లు గెలవాలన్నారు. ఏపీలో కాంగ్రెస్ గెలుపుపై అధిష్ఠానం సైతం ఫోకస్ పెట్టిందని, జాతీయ స్థాయిలో నాయకులు రాష్ట్రానికి వస్తారన్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున బీజేపీ చేసిన అన్యాయంపై నిరసన చేపడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్రమంత్రి పల్లం రాజు, రఘువీరారెడ్డి, తులసి రెడ్డి, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావుతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 30న రైతు హామీల సాధన దీక్ష

నిర్మల్ సెప్టెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 30న 24 గం

ప్రస్తుత, భవిష్య సవాళ్ళను ఎదుర్కొనేందుకు తీర రక్షక దళం అత్యాధునిక సాంకేతికతను అలవర్చుకోవాలి: రక్షణమంత్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 : భారత తీరరక్షక దళం-'ఐసిజి', కమాండర్ల 41వ సమావేశాలను రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు ప్రారంభించారు. న్యూఢిల్లీ లో జరుగుతున్న ఈ మూడురోజుల సమావేశాలు మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, తీరప్రాంత భద్రత నేపథ్యంలో పలు వ్యూహాత్మక, నిర్వాహక, పాలనావరమైన అంశాలను 'ఐసిజి'కమాండర్లు చర్చించే వేదిక కానుంది.

తీరప్రాంత రక్షణదళ ముఖ్య కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో కమాండర్లనుద్దేశించి ప్రసంగిం చిన మంత్రి, సుదీర్ఘమైన మన తీర ప్రాంతాల రక్షణలో 'ఐసిజి' ముందువ రసలో నిలుస్తోందన్నారు. ప్రత్యేక ఆర్థిక మండలిపై నిరంతర నిఘా ద్వారా ఉగ్రవాద నిరోధం సహా అక్రమ ఆయుధ సరఫరా, అక్రమ మానవ రవాణా, మాదకద్రవ్యాల వ్యాపారాలను అడ్డుకుంటోందని ప్రశంసించారు. ఆపద సమయాల్లో దేశ సేవలో అనమాన ధైర్య సాహసాలతో నిమగ్నమయ్యే 'ఐసిజి' బృందాన్ని అభినందించిన రాజ్ నాథ్ సింగ్, ఇటీవల పోర్బందర్ లో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులర్పించారు.

దేశంలో సంభవించే విపత్తులను ఎదుర్కోవడంలో 'ఐసిజి' పాత్ర అసమానమైనదని పేర్కొన్న మంత్రి, మిచాంగ్ తుఫాను సమయంలో చెన్నై తీరం వద్ద ఏర్పడ్డ చమురు నౌక దుర్ఘటనకు సత్వరమే స్పందించి, తీరప్రాంత జీవ పర్యావరణానికి ముప్పు ఏర్పడకుండా దళం కాపాడిందని ప్రశంసించారు.

అస్థిరమైన నేటి పరిస్థితులలో ప్రస్తుత, భవిష్య సవాళ్ళను సమర్థంగా ఎదుర్కొనేందుకు మానవ ప్రమేయం నుంచి సాంకేతికత సాయంతో ముందుకు సాగాలన్న మంత్రి, ప్రపంచంలోనే అతిశక్తిమంతమైన దళంగా'ఐసిజి'ని తీర్చిదిద్దగలమని చెప్పారు.

తీరప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా భద్రతా పటిమ అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు.

"ప్రపంచం సాంకేతిక విప్లవాన్ని చవి చూస్తోంది.. కృత్రిమ మేధ, క్వాంటమ్ టెక్నాలజీ, డ్రోన్ల వంటి వ్యవస్థల రాకతో భద్రతా రంగం కూడా అనేక మార్పులకు లోనవుతోంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులను గమనిస్తే, రానున్న రోజుల్లో తీరప్రాంతాల్లో రక్షణ సవాళ్ళు పెరుగుతాయి. అందుకనే అప్రమత్తత అత్యవసరం, భద్రతను అందించడంలో మానవుల పాత్ర ఎప్పుడూ ముఖ్యమైనదే, అయితే, మన తీరప్రాంతా భద్రతాదళం సాంకేతికతలో ముందంజలో ఉండననే పేరు తెచ్చుకోవాలి.." అని మంత్రి ఉద్బోధించారు.

తాజా సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందు ఉండవలసిందేనన్న మంత్రి, సాంకేతిక రెండు వైపులా పదునున్న కత్తి వంటిదని, అది కలిగించే నష్టాల పట్ల జాగురూకతతో మెలాగాలని కమాండర్లకు సూచించారు. సాంకేతికత తెచ్చిపెట్టే సవాళ్ళను, సమస్యలను 'ఐసిజి' ముందుగానే ఊహించి వాటిని వమ్ము చేసే జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

అత్యాధునిక స్వదేశీ పరిజ్ఞానం, పరికరాలతో 'ఐసిజి' సహా మన రక్షణ దళాలను బలోపేతం చేయాలన్న ప్రధానమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వ సంకల్పాన్ని పునరుద్ఘాటించిన మంత్రి, 'ఆత్మనిర్భరత' ఆశయ సాధన దిశగా 4,000 కోట్ల రూపాయల ఖర్చుతో దేశంలోని నౌకాశ్రయాల్లో 31 యుద్ధనౌకలను దళం కోసం నిర్మింపజేస్తోందని తెలియచేశారు. 'ఐసిజి' ని బలోపేతం చేసేందుకు మల్టీ మిషన్ మేరిటైమ్ విమానాలు, స్పాట్టర్ ఆధారిత రేడియోలు, శత్రుదళాల కదలికలను నిరోధించే పడవలు, డోర్నియర్ రకం విమానాలు, అత్యాధునికమైన వేగవంతమైన నిఘా పడవల కొనుగోళ్లకు సంబంధించి 'డిఫెన్స్ ఆక్విజిషన్ కౌన్సిల్' అనుమతుల గురించి ప్రస్తావించారు. మారుతున్న కాలంతో పాటు తమను తాము మార్చుకుంటూ ముందుకు వెళుతున్న త్రివిధ దళాలు స్ఫూర్తితో 'ఐసిజి' సైతం అడుగులు వేస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించాలని, నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని అన్నారు.

ఇటీవల చెన్నైలో హృద్రోగంతో అకాల మరణం చెందిన 'ఐసిజి' డైరెక్టర్ జనరల్ రాకేశ్ పాల్ కు నివాళులు అర్పిస్తూ, ఆయన ఇతరుల పట్ల సానుభూతితో మెలిగిన సమరుడైన అధికారి అని, పాల్ మరణం తీరని లోటని అన్నారు.

ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరామనే, రక్షణ ఉత్పత్తుల విభాగం కార్యదర్శి శ్రీ సంజీవ కుమార్, మాజీ సైనికోద్యోగుల సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ నితిన్ చంద్ర, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

సదస్సు సందర్భంగా 'ఐసిజి' కమాండర్లు త్రివిధ దళాల ప్రధానాధికారి, నౌకాదళ ప్రధానాధికారి, ఇంజనీర్- ఇన్- చీఫ్ లతో సమావేశమవుతారు. తీరప్రాంత భద్రతకు సంబంధించిన అన్నీ అంశాలను చర్చించి, వివిధ దళాల మధ్య సహకారానికి, 'ఐసిజి' లో ప్రాథమిక నడుపాయాల అభివృద్ధికి ఈ సమావేశాలు దోహదపడగలవని భావిస్తున్నారు.

గత ఏడాదిలో చేపట్టిన కీలక నిర్వహణ, సాధన సంపత్తి , సిబ్బంది సంక్షేమం, శిక్షణ, పాలనాపరమైన పథకాలను 'ఐసిజి' సీనియర్ అధికారులు విశ్లేషించి, మదింపు చేసే అవకాశాన్ని ఈ మూడురోజుల సమావేశాలు కల్పిస్తున్నాయి. దేశ తీర ప్రాంత భద్రతకు అనుసరించవలసిన వ్యూహాలును చర్చించడం సహా, 'మేకిన్ ఇండియా' పథకం ద్వారా స్వదేశీకరణ పథకాలకు ఊతమివ్వడం, తద్వారా ప్రభుత్వ 'ఆత్మ నిర్భర్ భారత్' సూత్రంతో మమేకమవడం 'ఐసిజి' తీసుకుంటున్న చర్యలను అధికారులు సమీక్షిస్తారు.

గుడికి వెళ్లి వస్తుండగా.. గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

-ట్రక్కును ఢీకొట్టిన కారు... ఏడుగురు స్పాట్ డెడ్

గుజరాత్ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సబర్ కాంత జిల్లాలోని హిమత్‌నగర్ సమీపంలో బుధవారం తెల్లవారుజామున వేగంగా దూసుకొచ్చిన ఓ కారు కంట్రోల్ తప్పి ముందు వెళ్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందుభాగం నుజ్జునుజ్జ అయ్యింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు మరణించగా, ఒకరు తీవ్రంగా గాయపడినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) విజయ్ పటేల్ తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక శాఖ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో ఇరుకున్న మృతదేహాలను కట్టర్‌ను ఉపయోగించి బయటకు తీసి పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

పాలమూరు-రంగారెడ్డికి రూ.27500 కోట్లు కేటాయింపు: ఉత్తమ్

జోగులాంబ గద్వాల సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గట్టు ఎత్తిపోతల పథకం పనులను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. గట్టు, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేస్తామని, గత ప్రభుత్వం పాలమూరు, రంగారెడ్డికి నీటి కేటాయింపులు చేయలేదని మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డికి రూ. 27500 కోట్లు కేటాయించామని ఉత్తమ్ పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు అక్కడికక్కడే పలు నిర్ణయాలు తీసుకున్నారు.

అన్య మతస్థుడు తిరపతి వెళ్లాలంటే రూల్స్ ఫాలో అవ్వాల్సిందే..

-పాప పరిహారార్థం తప్పు చేసిన జగన్మోహన్ రెడ్డిని స్వామివారు తిరుపతికి పిలిచారు

-జగన్ మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు ఘాటు వ్యాఖ్యలు

పశ్చిమగోదావరి, సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. క్రైస్తవుడు అయిన జగన్మోహన్ రెడ్డి మెట్లు ఎక్కి కాలినడకన తిరుపతి వెళుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి క్రైస్తవుడు అనేది అందరికీ తెలిసిందే అని.. ఎవరైనా తిరపతి వెళ్లాలంటే రూల్స్ ఫాలో అవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. మతపరంగా అన్య మతస్థుడు తిరుపతి వెళ్లాలంటే హిందూ మతం పట్ల అమితమైన విశ్వాసం ఉందని ఒక డిక్లరేషన్ ఇచ్చి వెళ్ళాలన్నారు. పాపపరిహారార్థం జగన్మోహన్ రెడ్డి చెంపలు వేసుకుని తిరుపతి లడ్డూను వానన చూసి పదిలేయకుండా నిండు విశ్వాసంతో తిరుపతి లడ్డూను తినాలని అన్నారు. పాప పరిహారార్థం తప్పు చేసిన జగన్మోహన్ రెడ్డిని స్వామివారు తిరుపతికి పిలిచినందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని అందరితో కలిసి స్వీకరించామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత తిరుపతి లడ్డూ స్వచ్ఛమైన నేతితో చాలా అద్భుతంగా తయారుచేశారని చెప్పారు. భక్తులు లడ్డూ ప్రసాదంపై ఎటువంటి అపోహలు పడవలసిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని హిందూ దేవాలయాల్లో ఎటువంటి దోషాలు జరగకుండా హిందూ మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రఘురామ కృష్ణం రాజు పేర్కొన్నారు.

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ 4వ తరగతి సిబ్బంది నూతన కమిటీ అధ్యక్షులుగా డి.శ్రీశైలం

హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ 4వ తరగతి సిబ్బంది నూతన కమిటీ అధ్యక్షులుగా డి.శ్రీశైలం ప్రధాన కార్యదర్శిగా ఆండాలు శ్రీనివాస్ కోశాధికారిగాఎస్.సునీల్ కుమార్ ఎన్నికైనారు. ఈరోజు ఎల్. బి.స్టేడియం లో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. సుదీర్ఘకాలంగా అధ్యక్షునిగా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఎం అంజయ్య సెప్టెంబర్ 30వ తేదీన పదవీ విరమణ చేయను ఉండడంతో ఈ ఎన్నిక జరిగింది. మిగతా పదవులకు త్వరలో నియామకాలు చేపడతామని, నాలుగో తరగతి సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు

అమ్మ సన్నిధిలో సర్వ దోష నివారణ శాంతి హోమం..

అమరావతి, సెప్టెంబర్ 26 : ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత ప్రాచుర్యం పొందిన విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో సర్వ దోష నివారణ కోసం శాంతి హోమాన్ని నిర్వహించారు.

ఆలయంలో సర్వదోష నివారణార్థం, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు అన్ని ప్రముఖ దేవాలయాల్లో శాంతి హోమములు నిర్వహించుటలో భాగంగా గురువారం దేవస్థానంలోని చండీ యాగశాలలో ఆలయ ఈవో కె ఎస్ రామరావు సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ఆలయ స్థానాచార్యులు విష్ణు భట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు, అర్చకులచే శాంతి హోమం శాస్త్రోక్తముగా నిర్వహించారు.

కార్యక్రమం అనంతరం ఆలయ ఈవో కేఎస్ రామారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేవస్థానంలో శుద్ధి కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇటీవలే దేవస్థానంలో పవిత్రోత్సవములు నిర్వహించడం జరిగినదని, అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వ పదార్థముల దోషములన్నీనివారణ అయ్యి, శాంతి పొందుటకు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న సత్సంకల్పంతో పవిత్ర ఇంద్రకీలాద్రిపై అమ్మలగన్నయమ్మ, జగన్మాత సన్నిధిలో శాంతి హోమం నిర్వహించామన్నారు.

పవన్ సమక్షంలో జనసేనలో బాలినేని, సామినేని, కిలారి చేరిక

అమరావతి, సెప్టెంబర్ 26 : వైసీపీ నేతలు బాలినేని, సామినేని, కిలారు రోశయ్య లు జనసేన పార్టీ చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో నేటి సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో పవన్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. వారితో పాటు పారిశ్రామికవేత్త కంది రవి శంకర్ కూడా జనసేనలో చేరారు. అంతకు ముందు భారీ సంఖ్యలో కార్యకర్తలతో ఒంగోలు నుంచి ర్యాలీగా బయలదేరి మంగళగిరికి చేరుకున్నారు బాలినేని.. అయనతో ఆయన కుమారుడు కూడా నేడు పవన్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు..

బీఎస్ఎన్ఎల్‌ను అడ్డుకోనేందుకు దిగివచ్చిన ఎయిర్‌టెల్, జియో..

న్యూ డిల్లీ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారత టెలికం దిగ్గజం రిలయన్స్ జియోతో పాటు ఇతర ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు అయిన భారతీ ఎయిర్‌టెల్, వీ (వొడాఐడియా) జులై నెలలో రీఛార్జ్ రేట్లను గణనీయంగా పెంచాయి. ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ రీఛార్జులు రెండింటినీ దాదాపు 15 శాతం వరకు పెంచాయి. టారిఫ్ రేట్లను గణనీయంగా పెంచడంతో చాలా మంది వినియోగదారులు ప్రభుత్వరంగ టెలికం ఆపరేటర్ అయిన బీఎస్ఎన్ఎల్ వైపు మొగ్గుచూపారు. ఈ పరిణామాన్ని దృష్టిలో ఉంచుకున్న జియో తన కస్టమర్లను నిలుపుదల చేసుకునేందుకు సరికొత్త సరసమైన రీఛార్జ్ ప్లాన్లను ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలో రోజుకు సగటున రూ.10కి సమాన ఖర్చుతో 98 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా, అపరిమిత కాలింగ్ వంటి సౌకర్యాలతో అదిరిపోయే ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను మీరూ తెలుసుకోండి.

రూ.999 రీఛార్జ్ ప్లాన్ వివరాలు ఇవే..

ఈ రీఛార్జ్ ప్లాన్ వ్యాలిడిటీ 98 రోజులుగా ఉంది. రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతోపాటు అపరిమిత కాలింగ్ చేసుకోవచ్చు. 2 జీబీ రోజువారీ డేటా కూడా లభిస్తుంది. అంతేకాదు 5జీ ఇంటర్నెట్ యాక్సెస్ ఉన్న ప్రాంతాల్లోనివారు అపరిమిత 5జీ డేటాను వాడుకోవచ్చు. జియోటీవీ, జియోక్లౌడ్, జియో సినిమా వంటి కాంప్లిమెంటరీ సబ్‌స్క్రిప్షన్‌లను కూడా వినియోగదారులు పొందవచ్చు.

ఎయిర్‌టెల్ నుంచి కూడా కొత్త ప్లాన్లు..

భారతీ ఎయిర్‌టెల్ కూడా ఇటీవల కొన్ని కొత్త రీఛార్జ్ ప్లాన్లను ప్రకటించింది. రూ.161, రూ.181, రూ.361 ప్లాన్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఇవన్నీ అదనపు డేటా ప్యాక్‌లు.

30 రోజుల వ్యాలిడిటీతో వీటిని కంపెనీ ఆవిష్కరించింది. గతంలో ఈ ఆఫర్ల వ్యాలిడిటీ పరిమితంగా ఉండేది. ఇప్పుడు వాటిని సవరించి కొత్త ప్లాన్లను కంపెనీ విడుదల చేసింది.

రూ161 ప్లాన్‌లో రోజువారీ డేటా వినియోగంపై ఎలాంటి పరిమితి ఉండదు. 12 జీబీ డేటా లభిస్తుంది. 30 రోజుల వ్యవధిలో వాడుకోవాల్సి ఉంటుంది.

అంటే ఒక్క జీబీ విలువ దాదాపు రూ.13కు సమానం. ఇక రూ.181 ప్లాన్ రోజువారీ డేటా వినియోగంపై పరిమితి లేదు. 30 రోజుల వ్యాలిడిటీ ఉండే ఈ ప్లాన్‌లో మొత్తం15ఉ డేటా లభిస్తుంది. సగటున ఒక్క జీబీ విలువ రూ.12కు సమానం.

ఇక రూ.361 రీఛార్జ్ ప్లాన్‌లో మొత్తం 50జీబీ డేటా లభిస్తుంది. రోజువారీ పరిమితి లేకుండా 30 రోజుల వ్యాలిడిటీతో ఈ డేటాను వాడుకోవచ్చు.

ఈ ప్లాన్‌లో ఒక జీబీ రూ.7కు సమానంగా ఖర్చవుతోంది.

వీరనారి చాకలి ఐలమ్మకు నీలం మధు నివాళులు..

మెదక్, సెప్టెంబర్ 26 : నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగదనుల అమరత్వమేనని, ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు, జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.

ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాలకనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలనే సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నీలం మధు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చాకలి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్, మురళీ, రాజ్ కుమార్, ఆంజనేయులు, నారాయణ రెడ్డి, చాకలి సత్తయ్య, చాకలి కృష్ణ, చాకలి బాబు, సర్సింలు, యాదయ్య, కిషోర్, గోపాల్, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బికినీ వేసుకునేందుకు భార్య కోసం రూ. 418 కోట్లు ఖర్చు

దుబాయ్ సెప్టెంబర్ 26 ఏ భార్యకు ఏ భర్త అయినా ఏం బహుమతిగా ఇస్తాడు. చీరలో నగలో ఇస్తాడు. లేకుంటే నీకు ఇష్టమైంది ఏదైనా కొనుక్కొ అంటూ ఎంతో కొంత నగదు ఆమె చేతికి ఇస్తాడు. ఇదంతా దాదాపుగా అందరు భర్తలు చేసేదే. కానీ దుబాయ్‌లో బిలియనీర్ వ్యాపారవేత్త మాత్రం ఏకంగా ఓ ద్వీపాన్నే కొనేశాడు. అది కూడా ఆమె బికినీ వేసుకున్నప్పుడు ఎటువంటి ఇబ్బంది పడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఈ భార్యా భర్తల ఖరీదైన ఈ ప్రేమ వ్యవహారం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దుబాయ్‌కు చెందిన మిలియనీర్, వ్యాపారవేత్త జమాల్ అల్ సదాక్ తన భార్య సౌదీ అల్ నదాక్ కోసం హిందూ మహాసముద్రంలో ఓ ద్వీపాన్ని కొనుగులు చేశారు. అది కూడా దాదాపు 50 మిలియన్ల డాలర్లతో కొనుగోలు చేశారు. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం రూ. 418 కోట్లు. తన కోసం తన భర్త కొనుగోలు చేసిన ఈ ద్వీపం విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. అంతేకాదు.. ఆ ఐలాండ్ వీడియోను సైతం ఆమె షేర్ చేసింది.

ఈ అలవాటు క్యాన్సర్ వంటి వ్యాధులకు దారి తీయవచ్చని తెలుసుకోవాలి: శ్రీ ప్రతాప్ రావు జాధవ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 : కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రతాప్ రావు జాధవ్, ఢిల్లీ లేడీ హార్డింగ్ వైద్య కళాశాలలో నిన్న జరిగిన కార్యక్రమంలో 'పొగాకు-రహిత యువత ప్రచారోద్యమం రెండో ఎడిషన్ ను ప్రారంభించారు. పొగాకు దుష్ప్రభావాల నుండి యువతను కాపాడే ధ్యేయంతో కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా దేశంలోని పలు ఆరోగ్య కేంద్రాల్లో పొగాకు వ్యసన విముక్తి కేంద్రాలను కూడా మంత్రి వీడియో మాధ్యమం ద్వారా ప్రారంభించారు.

"పొగాకు వ్యసనానికి ఏటా 13 లక్షల మంది భారతీయులు బలి అవుతున్నారు. ధూమపానాన్ని ఆధునిక యువత ఫ్యాషన్ గా భావిస్తోంది. ధూమపానం కాన్సర్ వంటి వ్యాధులకు దారి తీస్తుందని, యువత ఈ విషయాన్ని తెలుసుకోవాలి" అని శ్రీ జాధవ్ తెలిపారు.

పొగాకు అలవాటుకన్నా ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యతనివ్వాలని యువతకు సూచించిన మంత్రి.. ''మంచి ఆరోగ్యంతోనే, మన సంతోషం, కుటుంబ సభ్యుల సంతోషం కూడా ముడిపడి ఉంది" అని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన యువత దేశాభివృద్ధికి వెన్నెముకవంటిదన్న శ్రీ జాధవ్, పొగాకు జోలికి పోబోమని, ఇప్పటికే అలవాటు పడ్డవారు ఆ అలవాటును మానివేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. తమ ఇంటిలోని కౌమార వయస్కులు పొగాకు దురలవాటు బారిన పడకుండా పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారంతా 'నో టు టొబాకో' అంటూ పొగాకుకు దూరం ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, సెలెబ్రిటీలు కలిసి ఫోటోలు దిగారు. కార్యక్రమానికి హాజరైన అపరశక్తి ఖురానా, మను భాకర్, నవ్ దీప్ సింగ్, అంకిత్ బయన్ పురియా, గౌరవ్ చౌధరి, జాహ్నవీ సింగ్ వంటి సెలెబ్రిటీలు, క్రీడాకారులు, సామాజిక మాధ్యమ ప్రభావశీలురు పొగాకుకు వ్యతిరేకంగా అభిప్రాయాలను వెల్లడించారు.

పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, విద్యా సంస్థల్లో ప్రదర్శన కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక వీడియోని విడుదల చేసింది. కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కార్యకర్తలనుద్దేశించిన (హెల్త్ వర్కర్స్ గైడ్) పుస్తకం, పొగాకు-రహిత గ్రామాల కోసం అనుసరించదగ్గ ప్రామాణిక విధివిధానాలు (ఎస్ఓపీస్ ఫర్ విలేజస్ టు బీ టొబాకో ఫ్రీ), 2024-సంవత్సర పొగాకు నియంత్రణ చట్టాల సమర్థవంతమైన అమలు దిశగా పాలనా యంత్రాగాలకు సూచనలు (గైడ్ లైన్స్ ఫర్ లా ఎన్ఫోర్సర్స్ ఫర్ ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ టొబాకో కంట్రోల్ లాస్ 2024) - పేరిట మూడు మార్గదర్శక సూత్రాలు విడుదలయ్యాయి. పొగాకు వాడకం వల్ల క్యాన్సర్ బారినపడి కోలుకున్నవారు 'వాయిస్ ఆఫ్ టొబాకో విక్టిమ్స్'(విఒటివి) పేరిట బృందంగా ఏర్పడి, క్యాన్సర్ పై తమ పోరాట అనుభవాలను పంచుకున్న వీడియోని కూడా కార్యక్రమంలో ప్రదర్శించారు. ప్రచారోద్యమాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు ప్రముఖ ద్విచక్ర వాహన బృందాలు ? హార్లే ఓనర్స్ గ్రూప్, ఢిల్లీ బైకర్స్ బ్రేక్ ఫాస్ట్ రన్ సభ్యుల ప్రదర్శన కూడా ఏర్పాటయ్యింది.

ప్రచారోద్యమంలో ఆసక్తికల వారందరూ సామాజిక మాధ్యమం ద్వారా ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని తెలుసుకోవలసిందిగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ అధికారులు చేసిన విజ్ఞప్తితో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమం గురించి అభిప్రాయాలనూ, తాజా సమాచారాన్నీ ఇతరులతో పంచుకోవాలనీ, పొగాకు వ్యతిరేక సందేశం దేశంలోని అందరికీ చేరువయ్యేలా మద్దతును తెలపాలనీ మంత్రిత్వశాఖ కోరింది.

గత ఏడాది మే 31న, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నాడు తొలి 'యువతలో పొగాకు నివారణ' ప్రచారోద్యమాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మొదలుపెట్టింది. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపు; పొగాకు రహిత విద్యాసంస్థలు లక్ష్యంగా 'టొబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ (టీఓఎఫ్ఈఐ)' అమలు. 'కోట్పా' (సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం)-2003, 'ప్రొహిబిషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ సిగరెట్స్ యాక్ట్ (పిఇసిఎ)-2019' వంటి పొగాకు నివారణ చట్టాల బలోపేతం, కఠినమైన అమలు. పొగాకు-రహిత గ్రామాల ఏర్పాటు అనే నాలుగు కీలకమైన వ్యూహాలను ఈ ప్రచారోద్యమం అనుసరించింది. 1,41,184 విద్యా సంస్థలు, 12,000 గ్రామాలు పొగాకు-రహితమని గుర్త

భారతదేశంలో యానిమా- మాంగా సంస్కృతికీ, సృష్టికర్తలకూ ఆదాయం అందించే 'క్రియేటర్ ఎకానమీ'కి పెద్ద ఎత్తున ప్రోత్సాహం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 : భారతదేశంలో యానిమా, మాంగా సంస్కృతిని ప్రోత్సహించడానికి ఇండియా మీడియా, ఎంటర్ టైన్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఇఎఐ)తో కలిసి సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ, అధికారికంగా వేవ్స్ (డబ్ల్యుఎవిఇఎస్) యానిమా- మాంగా కాంటెస్ట్ (డబ్ల్యుఎఎం!)ను ప్రారంభించింది. స్థానికంగా ప్రతిభను ప్రోత్సహించడానికీ, జపనీస్ మాంగా యానిమాపై భారతీయ ప్రేక్షకుల్లో పెరుగుతున్న ఆసక్తిని ఉపయోగించడానికి లక్ష్యంగా రూపొందించిన "క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్"లో భాగంగా ఈ వినూత్నమైన పోటీని నిర్వహిస్తున్నారు.

కేంద్ర సమాచార, ప్రసార, రైల్వే, ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ 2024 ఆగస్టు 22న న్యూఢిల్లీలో క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్- మొదటి సీజన్‌ను ప్రారంభించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రకటించిన 'డిజైన్ ఇన్ ఇండియా, డిజైన్ ఫర్ ది వరల్డ్' దార్శనికతకు అనుగుణంగా రాబోయే వేవ్స్ సదస్సుకు ఈ పోటీ (ఛాలెంజ్) ముందస్తుగా నిర్వహిస్తున్న కార్యక్రమం.

విద్యార్థి, ప్రొఫెషనల్స్ కేటగిరీలలో పాల్గొనేవారు వ్యక్తిగతంగా లేదా బృందాలుగా (4 మంది వరకు) పోటీపడవచ్చు. పోటీలు రెండు స్థాయిల్లో ఉంటాయి. పదకొండు నగరాల్లో రాష్ట్ర స్థాయి పోటీలు, జాతీయ స్థాయి ఫైనల్ పోటీలు నిర్వహిస్తారు.

వెబ్‌టూన్స్, యానిమా అండ్ మాంగాలకు భారతదేశంలోనూ ప్రపంచంలోనూ ఉన్న విస్తృతమైన అవకాశాల గురించి సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు మాట్లాడుతూ "సమృద్ధమైన కథనాలు, సృజనాత్మక శైలులు, సజీవమైన ప్రాణవంతమైన కళలతో, వామ్ భారతీయ ప్రతిభను ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లగల సామర్థ్యాన్ని కలిగి ఉందని, కొత్తతరానికి ధైర్యంగా కలలు కనేందుకు, ప్రపంచంలో ఉన్న సృజనాత్మకతకు అత్యంత చేరువ కావడానికి ప్రేరణ ఇస్తుందని చెప్పారు. ఇటువంటి సృజనాత్మకంగా అల్లిన కథలకు భారతీయ వినియోగదారులలో ఉన్న మక్కువను తీర్చడంలోనూ, మన సృజనాత్మక పరిధిని సుసంపన్నం చేయడంలో కూడా దీనికి సామర్థ్యం ఉందని తెలిపారు.

వామ్ గురించి మాట్లాడుతూ 10 రాష్ట్రాలలో పోటీ వర్టికల్స్ లో శ్రీ జాజు మాట్లాడుతూ "ఇది విద్యార్థులు, నిపుణుల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంపొందిస్తుంది. సృజనాత్మకత, నైపుణ్య అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. వారి ప్రతిభను ప్రదర్శించడానికి వేదికలను అందించడం ద్వారా, సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా 'క్రియేట్ ఇన్ ఇండియా' దార్శనికతను బలోపేతం చేస్తున్నాం. ఈ చొరవ స్థానిక ప్రతిభను పెంపొందించడానికి, దేశంలోని ఎవిజిసి -ఎక్స్ఆర్, మీడియా రంగాలకు సానుకూల వ్యవస్థను అభివృద్ధి చేయడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అన్నారు.

మీడియా అండ్ ఎంటర్ టైన్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఇఎఐ) కార్యదర్శి శ్రీ అంకుర్ భాసిన్ మాట్లాడుతూ " భారతదేశంలో యానిమా- మంగా శక్తివంతమైన సంస్కృతిని తెరపైకి తీసుకురావడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ప్రతిభావంతులైన సృష్టికర్తలు తమ ప్రతిభను ప్రదర్శించడానికీ, ప్రపంచ ప్రేక్షకులను చేరుకోవడానికీ ఒక వేదికను అందించడం ద్వారా, సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా 'క్రియేట్ ఇన్ ఇండియా' దార్శనికతను బలోపేతం చేస్తున్నాం. ఈ చొరవ స్థానిక ప్రతిభను పెంపొందించడానికి, దేశంలోని ఎవిజిసి -ఎక్స్ఆర్, మీడియా రంగాలకు సానుకూల వ్యవస్థను అభివృద్ధి చేయడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అన్నారు.

ఏపీ సచివాలయ సంఘం గుర్తింపు రద్దు..

-సచివాలయ ఉద్యోగుల సంఘంకి ప్రభుత్వం షోకాజ్ నోటీస్

అమరావతి సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్న్యూస్); వెంకట్రామిరెడ్డి ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సాధారణ పరిపాలన శాఖ షోకాజ్ నోటీసులు అందజేసింది. ఏపీ సచివాలయ సంఘం గుర్తింపు రద్దు ఎందుకు చేయకూడదో తెలియచేయాలంటూ జీవీడీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. వెంకటరామిరెడ్డి అందుబాటులో లేకపోవటంతో అప్సా తరపున ప్రభుత్వానికి కార్యదర్శి కృష్ణ, ఇతర ఆఫీసుబేరర్లు సమాధానం ఇచ్చారు. వెంకట్రామిరెడ్డి వ్యక్తిగత హోదాలోనే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని ప్రభుత్వానికి అప్సా కార్యదర్శి, ఆఫీసు బేరర్లు వివరణ ఇచ్చారు. సచివాలయానికి వెలుపల చేసిన కార్యకలాపాల గురించి తమను ఎప్పుడూ సంప్రదించలేదని సాధారణ పరిపాలన శాఖకు వివరించారు.

విజయవాడ దుర్గమ్మ లడ్డూ ప్రసాదం తయారీలోనూ లోపాలు..

-తనిఖీల్లో బయటపడ్డ నిజాలు

విజయవాడ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్):వైసీపీ ప్రభుత్వ హయంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతు కొవ్వు కలిసిన కల్తీ నెయ్యి వాడకంపై హిందువులు, ధార్మిక సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్న వేళ.. విజయవాడలోని దుర్గమ్మ లడ్డూ తయారీలో కూడా లోపాలు ఉన్నట్టు బయటపడ్డాయి.విజయవాడ: వైసీపీ ప్రభుత్వ హయంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతు కొవ్వు కలిసిన కల్తీ నెయ్యి వాడకంపై హిందువులు, ధార్మిక సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్న వేళ.. విజయవాడలోని దుర్గమ్మ లడ్డూ తయారీలో కూడా లోపాలు ఉన్నట్టు బయటపడ్డాయి. దుర్గమ్మ లడ్డూ ప్రసాదంలో వినియోగించే జీడిపప్పు ప్యాకెట్లపై లేబుల్స్ కనిపించడం లేదని తనిఖీల్లో వెల్లడైంది. దుర్గమ్మ లడ్డూ ప్రసాదం నాణ్యతపై భక్తులు అనుమానాలు వ్యక్తం చేయడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో లోపాలు బయటపడ్డాయి .కాంట్రాక్టర్లు నాసిరకం సరుకు సరఫరా చేస్తున్నట్టు తేలింది. జీడిపప్పు, ఇతర ప్యాకెట్లపై లేబుల్స్ కనిపించ లేదు. దీంతో నాణ్యత లేకపోవడంతో 1,100 కిలోల కిస్మిస్, 700 కేజీల జీడిపప్పును అధికారులు తిప్పి పంపించారు. జీడిపప్పు, కిస్మిస్ నాణ్యతకు తిలోదకాలు అద్దినట్టు స్పష్టమవుతోంది.లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించే ఆవు నెయ్యి, బెల్లం, శెనగపప్పు నమూనాలను కూడా పరీక్షించేందుకు హైదరాబాద్‌కు పంపినట్టు తెలుస్తోంది. ల్యాబ్ రిపోర్ట్స్ రావడానికి14 రోజుల సమయం పడుతుందని సమాచారం. అమ్మవారి లడ్డూ ప్రసాదం తయారీలో ఎక్కువగా జీడిపప్పు, కిస్‌మిస్‌లను వినియోగిస్తుంటారు. అయితే లడ్డూ నాణ్యతపై భక్తులు సందేహాలు వ్యక్తం చేస్తుండడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు.

28న తిరుపతికి వెళ్లనున్న వైఎస్ జగన్

-జగన్ గో బ్యాక్ జగన్ అంటూ అలిపిరి వద్ద స్వాములు ఆందోళన

తిరుపతి, సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తిరుమల లడ్డూ వివాదంలో ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 28న తిరుపతికి వెళ్లనున్నట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో తిరుమలలో పలువురు స్వాములు నిరసనకు దిగారు. గో బ్యాక్ జగన్ అంటూ గురువారం అలిపిరి వద్ద శ్రీనివాస ఆనంద స్వామీజీతో పాటు పలువురు స్వాములు ఆందోళనకు చేపట్టారు. గో బ్యాక్ క్రిస్టియన్ జగన్ అంటూ ప్లే కార్డ్స్‌తో నినాదాలు చేశారు.ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాలు భార్యతో వచ్చి పట్టువస్త్రాలు సమర్పించని జగన్ ఇప్పుడు ఎందుకు తిరుమలకు వస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నో ఆలయాలపై దాడి జరిగినప్పుడు నోరు మెదపని జగన్ ఇప్పుడు ప్రెస్‌మీట్ ఎందుకు పెట్టారని నిలదీశారు. ఏ మొహం పెట్టుకొని జగన్ తిరుమలకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తిరుమల పర్యటనను అడ్డుకుంటామని స్వాములు స్పష్టం చేశారు. తమపైన ఆయన వాహనాలు ఎక్కించుకొని తిరుమలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. జగన్ పర్యటన సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య ఉత్పన్నమైతే జగనే బాధ్యత వహించాల్సి వస్తుందని స్వాములు హెచ్చరించారు.

'మోదీ దౌత్య వ్యూహాన్ని' బలోపేతం చేసిన అమెరికా పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 : ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మూడు రోజుల అమెరికా పర్యటన ఫలప్రదంగా పూర్తి అయిన సందర్భంగా కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా... ప్రధానికి అభినందనలను తెలియజేశారు.

సామాజిక ప్రసార మాధ్యమవేదిక 'ఎక్స్' లో శ్రీ అమిత్ షా ఈ కింది విధంగా ఒక సందేశాన్ని పొందుపరిచారు:

"అమెరికా మూడు రోజుల పర్యటన ఫలప్రదమైనందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి అభినందనలు. మోదీ దౌత్య వ్యూహం ఈ పర్యటన ద్వారా మరింతగా బలపడింది. అసలైన అభివృద్ధికి నిర్వచనంగా నిలుస్తూ...ప్రపంచంలో మార్పులు తెచ్చే దిశగా భారత్ పాత్రను తీర్చిదిద్దడానికి ఇది ఉపయోగపడింది. విజయవంతమైన క్వాడ్ సదస్సుగానీ, మోదీ-అమెరికా స్థానికులతో నిర్వహించిన సమావేశంగానీ, ప్రపంచ భవిష్యత్తుపై ఐరాస నిర్వహించిన సమావేశంగానీ- అన్నీ కూడా ప్రపంచవ్యాప్తంగా ఆయనకు లభించిన ప్రజాదరణను ప్రతిఫలిస్తున్నాయి. మోదీజీ నాయత్వం- భారతదేశపు ఖ్యాతిని పెంచడంతోపాటు, ఇపుడు మనం ఏం చెప్పినా ప్రపంచం ఆలకించేలా, ప్రపంచ సంక్షేమ కార్యక్రమాల్లో భారతదేశాన్ని తప్పనిసరి భాగస్వామిగా చేసింది" అని అమిత్ షా పేర్కొన్నారు.

రేషన్ షాపులు కేటాయించాలని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన..

సిరిసిల్ల, సెప్టెంబర్ 26 : : తమ రేషన్ షాపులు తమకే కేటాయించాలని మాజీ రేషన్ డీలర్లు జిల్లా కేంద్రంలో గురువారం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల ప్రభుత్వం భర్తీ చేసిన 58రేషన్ షాపులను తమకే కేటాయించాలని గతంలో రేషన్ డీలర్లుగా పనిచేసిన 30 మంది జిల్లా కేంద్రంలోని సాయి నగర్ వాటర్ ట్యాంక్ ఎక్కి పెట్రోల్ బాటిళ్లతో నిరసన తెలిపారు.

పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను బుజ్జగించే ప్రయత్నం చేయడంతో చాలాసేపటికి కిందికి దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కలెక్టర్ వెంటనే రావాలని, పోలీసులు పైకి రావడానికి ప్రయత్నిస్తే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని బాధితులు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ? అక్రమంగా నియమించిన రేషన్ డీలర్ షాపుల భర్తీని వెంటనే రద్దు చేసి, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

28న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో పూజల్లో పాల్గొనాలి

- వైసీపీ నేతలు, కార్యకర్తలకు జగన్ పిలుపు

- డిక్లరేషన్‌పై ఉత్కంఠ...

అమరావతి సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈనెల 28న మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళుతున్న నేపద్యం లో జగన్ తిరుమలకు వచ్చే రోజే అంటే ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో పూజల్లో పాల్గొనాలని వైసీపీ నేతలు, కార్యకర్తలకు జగన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. "తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వేంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, స్వామివారి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను,రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా సీఎం చంద్రబాబు అసత్య ప్రచారం చేశారు. తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేశారు. చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో సెప్టెంబరు 28న పూజల్లో పాల్గొనాలని వైయస్సార్‌సీపీ పిలుపునిస్తోంది" అని జగన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్ ఈనెల 28న తిరుపతికి వచ్చి అలిపిరి నడక దారిలో తిరుమల చేరుకుని 29న శ్రీవారిని దర్శించుకుంటారని సమాచారం.

డిక్లరేషన్‌పై ఉత్కంఠ...

అయితే అన్యమతస్తులు శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ ఫామ్ ఇవ్వాల్సి ఉంటుంది. గత ఐదేళ్లలో సీఎం హోదాలో జగన్మోహన్ రెడ్డి అనేకసార్లు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రభుత్వంలో ఉండటంతో అధికారులు ఎవరూ జగన్‌ను డిక్లరేషన్ గురించి ఒత్తిడి చేయలేదు. దీంతో సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వకుండానే తిరుమల దర్శనానికి వెళ్లారు. అయితే తిరుమలకు వచ్చే భక్తులు కచ్చితంగా రూల్స్ పాటించాల్సి ఉంటుంది. అన్యమతస్తులు తిరుమల దర్శనానికి వస్తే స్వామి వారిపై తమకు విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో జగన్ కచ్చితంగా డిక్లరేషన్ ఫామ్ ఇవ్వాల్సిందే అని కూటమి పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. మరి ఈ నెల 28న తిరుమలకు వస్తున్న జగన్ డిక్లరేషన్ ఇస్తారా.. లేదా అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

ఫుట్ పాత్ ఆక్రమణలపై "హైడ్రా" దృష్టి సారించాలి

-ఆక్రమణ దారులు పెట్రేగిపోతున్నారు.

-దీంతో వాహన రద్దితో కాలుష్య కాసారంగా నగరం .

-తక్షణమే ఫుట్ పాత్, రోడ్లు ఆక్రమణలను కట్టడి చేయాలి.

-ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య డిమాండ్.

హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); హైదరాబాద్ నగరంలో ఫుట్ పాత్ ల ఆక్రమణ కారణంగా కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందని, తక్షణమే "హైడ్రా" నగర అంతర్గత ఆక్రమణలపై ద్రుష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వాలు చెప్పినంత తేలిగ్గా పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏ విభాగానికి ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించుకోవాలన్న ఆలోచన లేకపోవడం శోచనీయం అన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు చెరువుల పునరుద్ధరణకు, ఆక్రమణ చెర విడిపించడానికి హైడ్రా ను తీసుకురావడం అభినందనీయమని, అయితే హైడ్రా లక్ష్యాల్లో నగరంలో ఫుట్ పాత్ ల ఆక్రమణ అడ్డుకోవడం కూడా ఒకటని రంగయ్య అభిప్రాయపడ్డారు. ఫుట్ పాత్ లు ప్రభుత్వ ఆస్తులేనని, వాటి ఆక్రమణ కారణంగా వాహన రద్దీ తో కాలుష్యం పెరిగి నగర జీవనానికి ప్రమాదకరంగా మారుతోంది. చెరువుల ప్రక్షాళన కోసం కృషి చేస్తున్న "హైడ్రా" ఈ ఫుట్ పాత్ ఆక్రమణలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేగాక నగరంలో విచక్షణా రహితంగా చెట్లు నరికివేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఒక పక్కన ప్రభుత్వం చెట్ల పెంపకానికి కోట్లు ఖర్చు పెడుతుండగా అధికారులు చెట్ల కూల్చివేతను పాట్టించుకోకపోవడం హాస్యస్పదంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీశైల హుండీ ఆదాయం రూ.4 కోట్లు..

కర్నూలు , సెప్టెంబర్ 26 : శ్రీశైలంలో గురువారం జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,00,65,375 నగదు రాబడిగా లభించిందని ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు. ఇందులో ఆలయ హుండీల ద్వారా రూ.3,86,82,321లు, అన్నప్రసాద వితరణ హుండీ రూ.13,83,054, మొత్తం 4,00,65,375 ఆదాయం సమకూరిందన్నారు. కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 35 రోజులలో అంటే ఆగస్టు 22 నుండి సెప్టెంబర్ 25వరకు సమర్పించడం జరిగిందన్నారు.

అదేవిధంగా అన్నదానం హుండీ రాబడి మార్చి 12వ తేదీ నుంచి సెప్టెంబరు 25వ తేదీ వరకు వచ్చిందని వివరించారు. వీటితో పాటు 488 యుఎస్ఏ డాలర్లు, 12 - కువైట్స్ దినార్స్, 6000- ఉగాండా షిలింగ్స్. 30 ? యుకే పౌండ్సు, 60 సింగపూర్ డాలర్లు, 20 హంకాంగ్ డాలర్లు 10 ఈరోస్, 20 - మలేషియా రింగిట్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఉండిని లెక్కింపు చేపట్టడం జరిగిందని ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఆర్. రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ బుక్ పని ప్రారంభమైంది-నారా లోకేష్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 26 : మాజీ ముఖ్యమంత్రి జగన్ దేవుడి జోలికి వెళ్తే ఏమైందో గత ఎన్నికల్లో మీరంతా చూశారు. మనం ఏమతానికి చెందిన వారమైనా అన్నిమతాలను గౌరవించాలి. మేం చర్చి, మసీదులకు వెళ్లినపుడు వారి మత విశ్వాసాలకు అనుగుణంగా నడుచుకుంటాం. తిరుమల వెళ్తానంటున్న జగన్ డిక్లరేషన్ ఇచ్చే సాంప్రదాయాన్ని పాటిస్తే బాగుంటుందని రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీకాకుళంలో స్కూలు పరిశీలన అనంతరం లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ? తిరుమల లడ్డూ నాణ్యతాలోపంతోపాటు అనేక సమస్యలను భక్తులు యువగళం పాదయాత్రలో నా దృష్టికి తెచ్చారు. అధికారంలోకి వచ్చాక టిటిడిని ప్రక్షాళన చేయాలని ఈఓకు చెప్పాం. నెయ్యి సరఫరా చేసే కంపెనీ టర్నోవర్ 250 కోట్లు ఉండాలన్న నిబంధనను వైవి సుబ్బారెడ్డి రూ.150కోట్లకు తగ్గిస్తూ ఎందుకు సవరించారు. తిరుమలలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చేందుకు కమిటీ వేశాం. ఆ కమిటీ విచారణలో వాస్తవాలు బయటకు వస్తాయి. ఇప్పుడు తిరుమల లడ్డూ క్వాలిటీ బాగుందని వైసిపి ప్రజాప్రతినిధులు కూడా చెబుతున్నారు.

సూపర్ సిక్స్ పథకాల అమలుపై విలేకరుల ప్రశ్నలకు లోకేష్ సమాధానమిస్తూ జగన్ లా మేం పారిపోయే వ్యక్తులం, కాదు. ఇప్పటికే పెన్షన్లు, మెగా డిఎస్సీ హామీలను అమలు చేశాం. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారు. పథకాల అమలుపై మాకు చిత్తశుద్ధి ఉంది. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. జగన్ లా పరదాలు కట్టుకుని మేం తిరగడంలేదు. తప్పు చేయకపోతే వారు ఎందుకు భయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలమధ్య ప్రజావేదిక నిర్వహిస్తున్నారు.

చదివినా, చూసినా ఆరోగ్యానికి హానికరం. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ చేయబోమని కేంద్రమంత్రి కుమారస్వామి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంగా చెప్పారు. ప్రైవేటీకరణ లేదని నేను, మా ఎమ్మెల్యేలందరం నిన్న స్పష్టంచేశాం. విశాఖ ఉక్కును బతికించడం కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. వైసిపి నాయకులు ఎందుకు కంగారు పడుతున్నారో అర్థం కావడం లేదు. ఇటీవల వరదలు సంభవించిన సమయంలో కష్టకాలంలో ఉన్న ప్రజలకు మేం అండగా నిలబడ్డాం. జగన్ ప్రజాధనంతో 2 బుల్లెట్ ప్రూఫ్ కార్లు కొనుక్కున్నారు కానీ ఏ నాడు జనం ముందుకు వెళ్తలేదు. ఎవరు అసలైన ప్రజానాయకులో రాష్ట్రప్రజలకు అర్థమైందని లోకేష్ పేర్కొన్నారు.

ఫోర్త్ సిటీ నిర్మాణంలో, అభివృద్ధిలో పాలుపంచుకోండి -ఉప ముఖ్యమంత్రి భట్టి పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 :. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో, ఫోర్త్ సిటీ నిర్మాణంలో, ఎదుగుదలలో పాలుపంచుకోవాలని అమెరికన్ పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. అమెరికాలోని లాస్ వేగాస్ లో ప్రారంభమైన అంతర్జాతీయ మైనెక్స్-2024 ప్రదర్శనలో పాల్గొన్న అనంతరం పలు అమెరికన్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆయనతోపాటు రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ , స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్, ఇంకా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారతదేశంలో పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడులకు, వ్యాపారాలకు హైదరాబాద్ అత్యంత అనువైన ప్రాంతమని, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తుందని, కనుక ఇక్కడ ఖనిజ పరిశ్రమాభివృద్ధికి దోహదపడాలని ఇందుకు అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు,

ఖనిజాలను రక్షణతో మంచి ఉత్పాదకతతో ఉత్పత్తి చేయడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చవచ్చని తెలిపారు. భూగర్భంలో దాగిన విలువైన ఖనిజాలను వెలికితీయడంలో, నిలకడగల అభివృద్ధిని సాధించడంలో అమెరికన్ కంపెనీలు భాగస్వాములు కావచ్చని సూచించారు.

హైదరాబాద్ కు అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఫోర్త్ సిటీలో కూడా భాగస్వాములు కావాలని ఆయన అమెరికన్ పారిశ్రామిక కంపెనీలకు, వాణిజ్య సంస్థలకు పిలుపునిచ్చారు. ఇప్పటికే ఇక్కడ స్థాపించిన అమెరికన్ కంపెనీలు ఎంతో సౌకర్యవంతంగా తమ వ్యాపారాలను వృద్ధి చేసుకుంటున్నాయని, ఇంకా వివిధ రంగాల పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

తెలంగాణకు చెందిన ప్రభుత్వ కంపెనీ అయిన సింగరేణికి క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన ఇరుదేశాధినేతల సమావేశంలో పరస్పరం రెండు దేశాలు ఒకరికొకరు తోడ్పడాలని అంగీకరించిన నేపథ్యంలో అమెరికన్ కంపెనీలు మరింతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అమెరికన్ ప్రభుత్వ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న గ్లోబల్ మార్కెట్స్ సహాయ కార్యదర్శి అరుణ్ వెంకటరామన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ లో ఇప్పటికే అమెరికాకు చెందిన పలు సంస్థలు తమ వ్యాపార కార్యకలాపాలు విజయవంతంగా నిర్వహించుకుంటున్నాయని, ఈ ఒరవడిని కొనసాగిస్తూ మరిన్ని అమెరికన్ సంస్థలు తెలంగాణలో తమ వ్యాపారాలు ప్రారంభిస్తాయని ఆయన ఆశాభావం ప్రకటించారు.

భారీ యంత్రాలు, సేవల ప్రదర్శనలో 1900 కంపెనీలునాలుగేళ్లకు ఒకసారి జరిగే ఈ భారీ అంతర్జాతీయ మైనెక్స్-2024 ప్రదర్శనలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సుమారు 1900 యంత్ర ఉత్పత్తి సంస్థలు తమ స్టాల్స్ ను ఏర్పాటు చేసుకున్నాయి. వీటిలో భారీ మైనింగ్ తవ్వకాల యంత్రాలు మరియు ఖనిజ రవాణా వాహనాలు, రక్షణ సేవలు, అనుబంధ యంత్ర విభాగాలను ప్రదర్శనకు ఉంచారు. 121 దేశాల నుండి సుమారు 44,000వేల మంది ప్రతినిధులు దీనిలో పాల్గొంటున్నారు.

రాష్ట్రం నుంచి తొలిసారిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు సారథ్యంలోని రాష్ట్ర అధికారుల బృందం ప్రముఖ ఖనిజ పరిశ్రమల యంత్ర తయారీ సంస్థలైన కొమాట్సు, క్యాటర్ పిల్లర్, బి.కే.టి టైర్స్ తదితర స్టాల్స్ ను సందర్శించారు.

అధికోత్పత్తి సాధించే రక్షణ సహి

జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి):ఈనెల 27వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారత్ లో జరిగే దళిత జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని విడుదల చేస్తున్న భారాసా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, భారాస పార్టీ రాష్ట్ర నాయకులు పట్నం మాణిక్యం, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, సంగారెడ్డి టౌన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, వెంకటేశ్వర్లు, పెరుమల్ల నరసింహులు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

15 వేల కేజీల కల్తీ నెయ్యి సీజ్..

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై ఎస్ వో టి పోలీసులు దాడులు నిర్వహించారు. ఏకంగా 15వేల కేజీల కల్తీ నెయ్యి అధికారులకు చిక్కింది. మైలర్ దేవ్ పల్లి కాటేదాన్ పారిశ్రామిక వాడలోని కల్తీ నెయ్యి కేంద్రంపై గురువారం రాజేంద్రనగర్ పోలీసులు రైడ్స్ చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో, నిబంధనలకు విరుద్ధంగా నెయ్యి తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

సంఘటన స్థలానికి చేరుకున్న మైలర్ దేవ్ పల్లి పోలీసులు పరికరాలను పరిశీలిస్తున్నారు. 15 వేల కేజీల కల్తీ నెయ్యి స్వాధీనం చేసుకున్నారు.

సీజ్ చేసిన మెటీరియల్ ను ఎస్ఓటీ పోలీసులు మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు - డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 26 :మనం జీవిస్తున్న పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ పాడు చేస్తే మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కున్నట్లు అవుతుందని, సకల జీవకోటి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని లీడ్ ఇండియా అధ్యక్షులు కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కార్ఖానా గడ్డ ప్రభుత్వోన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ ఆరోగ్య ద్యోతక్వ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మానవ తప్పిదాలతోనే పర్యావరణ కాలుష్యం దినదినం పెరుగుతున్నదని, కలుషిత పర్యావరణంలో ప్రాణికోటి ఆరోగ్యం ప్రతికూల ప్రభావాలకు లోనవుతుందని అన్నారు. పీల్చే గాలి, తాగే నీరు, పంటలు పండించే నేలలకలుషితం అయితే మనిషి జీవితకాలం తగ్గి అకాల మరణాలు కూడా కలుగుతున్నాయని గుర్తు చేశారు. మనిషి ప్రమేయం లేకుండా పర్యావరణం మనగలుగుతుందని, పర్యావరణం లేకుండా జీవి మనుగడ అసాధ్యమని గుర్తెరిగి మసలు కోవాలని సూచించారు. పర్యావరణ ఆరోగ్యం

దెబ్బతింటే కరోనా లాంటి విపత్తులు వెంటాడుతాయని హెచ్చరించారు.

లీడ్ ఇండియా కార్యదర్శి డా ఎస్ మనోహరాచారి మాట్లాడుతూ గురువుల మార్గదర్శకత్వంలో ఎదిగిన విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని, క్రమశిక్షణతో కృషి చేస్తే అసాధ్యాలు కూడా సుసాధ్యాలు అవుతాయని అన్నారు. ఎదగడానికి సంకల్పం మాత్రమే ప్రధానమని, పేదరికం ఏ మాత్రం అడ్డు కాదని అన్నారు. సభాధ్యక్షుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ సత్యనారాయణ చారి మాట్లాడుతూ పెద్దలు సూచించిన మార్గంలో నడిస్తే సత్ఫలితాలు సిద్ధిస్తాయని అన్నారు. కార్యక్రమ సమన్వయ కర్త నంది శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టుదలతో కూడిన కృషి మనిషిని మహోన్నత మనీషిగా మార్చుతుందని అన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీవుద్యార్థులకు నిర్వహించిన పర్యావరణ కాలుష్యం - పరిష్కార మార్గాలు అనే అంశంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు లీడ్ ఇండియా పక్షాన బహుమతులు ప్రదానం చేశారు.

బీసీ కుల సంఘాల సమైక్యతకు బహుజన వాదానికి పద్మశాలీల ముందడుగు

-స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు పెంచాలి

-బీసీరాజకీయ ప్రజా ప్రతినిధులు కుల సంఘాల ఐక్యవేదికలో నినదించిన నేతలు

హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్):బీసీ కుల సంఘాల సమైక్యతకు బహుజన వాదానికి పద్మశాలీల ముందడుగు హర్షనీయమని , బడుగుల అడుగులకై నాడు బాపూజీ మొదలు నేడు యావత్ పద్మశాలీల సమాజం కదం తొక్కడం ఉద్యమానికి ఊపిరిఅని బీసీరాజకీయ ప్రజా ప్రతినిధులు కుల సంఘాల ఐక్యవేదిక ప్రముఖులు ముక్తకంఠంతో పేర్కొన్నారు గురువారం హైదరాబాద్ నారాయణగూడ పద్మశాలి భవనంలో అఖిలభారత పద్మశాలి రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ కుల సంఘాల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఎమ్మెల్సీ ఎల్ రమణ, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, లతో పాటు 103 కుల సంఘాలకు పైగా ప్రతినిధులు, పద్మశాలి కుల పెద్దలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల ఐక్యతకు జాయింట్ యాక్షన్ కమిటీ (జేసీసీ) ని ఏర్పాటు చేయాలని వారంతా తీర్మానం చేశారు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఓసిల చివరి సీఎం రేవంత్ రెడ్డి అని రాబోయే 2028 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు బీసీల రాజ్యాధికారం కోసం బీసీ నాయకులంతా ఐక్యం కాకుంటే బలగం సినిమాలోనీ కుటుంబంల ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు క్షోభిస్తుందని అన్నారు రానున్న ఎన్నికల్లో బీసీ ఓట్లు లేకుండా ఓసీలు గెలుస్తారా అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటే రానున్న ఎన్నికల్లో ఓసీలు నాకు ఓట్లు వేయకండి, మీరు కూడా నాల సవాల్ చేస్తారా బీసీ ఓట్లు లేకుండా మీరు గెలుస్తారా అంటూ ఓసి నాయకులకు వేదిక మీది నుండి రాజకీయ సవాల్ విసిరార్. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా బీసీలకు రాజ్యాధికారం దక్కలేదని ఒక్క మారు బీసీ ముఖ్యమంత్రి కాలేదని రాజ్యమేలుతున్నదంత ఓసి లేనని విమర్శించారు . 1952 నుండి 2023 వరకు ఐదు మంది బీసీలే ఎమ్మెల్యేలు కావడం బీసీల దౌర్భాగ్యం అని నేడు అసెంబ్లీలో 14 మంది ఓసి మహిళలు ఉన్నారని, ఇప్పటికైనా బీసీలంతా మేల్కొనాలని బీసీల రాజ్యాధికారం కోసం ఐక్యమై పోరాడుదాం అని తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. : కులగణన ప్రక్రి యను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నిర్వహిం చుకుంటే మంచిదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొన్ని కులాలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కేటగిరిలో ఉన్నాయని, ఓ రాష్ట్రంలో ఓసీ అనుకున్న కులం మరో రాష్ట్రంలో బీసీగా పరిగణించబడుతున్నందున, జనగణన సంపూర్ణం గా రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టి కులాల వారీగా లెక్కలు బయటకు తీయాలని అభిప్రాయపడ్డారు. అలా చేస్తే కోర్టులు కూడా అడ్డు చెప్పే ఆస్కారం ఉండదని, తమిళనాడు ఇమ్యాగురించి చదివినవ్యక్తిగా చెబుతున్నానన్నారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లా డుతూ.. ప్రస్తుతం మతం, కులం, జాతీయత దాస్తే దాగేవి కావని, ఎవరు ఒప్పు కున్నా ఒప్పుకోకపోయినా ఈ దేశంలో ఇంకా కులం అనేది ఉన్నదనేది వాస్తవ మన్నారు. అణగారిన జాతుల హక్కుల కోసం ఆర్. కృష్ణయ్య చేస్తున్న పోరాటాన్ని అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.ఏర్పాటు చేసిన సదస్సు తొలి నాంది అని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున బీసీ సదస్సులు ఏర్పాటు చేసి రాజ్యాధికారం దిశగా అడుగులు వేద్దామని బీసీ కుల సంఘ నేతలకు పిలుపునిచ్చారు.. బీసీల రాజ్యాధికార ఉద్యమానికి బీసీలంతా ఐక్యం కాకుంటే బాపూజీ ఆత్మకు శోభిస్తుందని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి పేర్కొన్నారు. బీసీల ఐక్యత సాధన కోసం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఎంతో కృషి చేశారని ఆయన ఆశయ సాధనే ధ్యేయంగా పద్మశాలీలంతా బీసీ ఐక్య సాధనలో ముందు ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవ్వారి భాస్కర్ వాసాల రమేష్ , బోసం వుర్మిల వనం, దుశ్శాంతల గుంటక రూప కందగట్ల బిక్షపతి, వనం విశ్వనాథం గుర్రం శ్రవణ్ జే ల్లా నరేందర్, బిల్ల దీపిక బొమ్మ ప్రవల్లిక కొక్కుల దయానంద్, మెతుకు సత్యం, సినిమా హీరో వైభవ్, డాక్టర్ మమత, బొమ్మ అమరేందర్, చిన్ని రాకేష్, విజయలక్ష్మి 103 పైగా కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

దసరా ఉత్సవాలకు అక్టోబర్ 3 నుంచి 12 వ తేదీవరకు హైదరాబాద్ కు ప్రత్యేక బసలు

అమరావతి సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : దసరా ఉత్సవాలు సమీపిస్తుండడంతో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపేందుకు ప్రణాళికలను సిద్ధం చేసింది. అక్టోబర్ 3 నుంచి 12 వ తేదీవరకు జరుగనున్న శరన్నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ తో పాటు విజయవాడ కు వచ్చే రాజమహేంద్రవరం, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై కు ప్రత్యేక బస్సులను నడపనుంది.ముఖ్యంగా హైదరాబాద్‌లో నివాసించే ఆంధ్రవాసులు దసరా సెలవులకు స్వస్థలాలకు వెళ్లనున్నందున విజయవాడ నుంచి హైదరాబాద్‌కు 353 బస్సులను నడపాలని నిశ్చయించింది . రాజమహేంద్రవరానికి 241, విశాఖపట్నంకు 90, బెంగళూరుకు 14, చెన్నైకు 22, ఇతర ప్రాంతాలకు 244 బస్సులను నడుపనున్నారు. అక్టోబర్ 15వ తేదీ వరకు 13 రోజుల పాటు బస్సులను నడుపనున్నట్లు అధికారులు వెల్లడించారు.

చివరి ఆయకట్టువరకు సాగునీరు అందిస్తాం:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు

- పాలేరుఎడమ కాల్వకట్టను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం

- శాశ్వత పరిష్కారంకోసం కట్టను 10అడుగులు వెడల్పు పెంచుతాం

- పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి): పాలేరు ఎడమ కాల్వ ఆయకట్టుకు సంబంధించి జిల్లాలో చివరి భూముల వరకు సాగునీరు అందిస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కూసుమంచి మండలం హత్యాతండా లోని పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం పరిశీలించారు.

పాలేరు ఎడమ కాల్వ కట్ట వైపు ఊట నీటిని 100 హెచ్.పీ. సామర్థ్యం గల 11 మోటార్ల ద్వారా సుమారు 200 క్యూసెక్కుల నీటిని కాలువలోకి ఎత్తి పోసే ప్రక్రియను, అసిస్టెంట్ ఇంజనీరింగ్ విద్యుత్ ఆపరేషన్ విభాగాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. నీరు ఎలా వచ్చిందో క్షుణ్ణంగా తెలుసుకున్నారు. పాలేరు నుంచి జుజ్జులావు పేట వైపు కట్ట చివరి వరకు నడిచి కట్ట పటిష్టతను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... పాలేరు ఎడమ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్న రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు తప్పనిసరిగా అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

పాలేరు ఎడమ కాల్వ ద్వారా 2500 నుంచి 3000 క్యూసెక్కుల సాగునీటి విడుదల చేస్తున్నామని, ప్రస్తుతం 10.9 అడుగుల ప్రవాహం మేర నీరు విడుదల అవుతుందని అన్నారు. క్రమక్రమంగా నీటి ప్రవాహం పెంచుతూ ఆయకట్టుకు నీరు విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వానాకాలం పంట సంరక్షణ కోసం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఇర్రిగేషన్ ఇఇ అనన్య, కూసుమంచి తహసీల్దార్ నురేష్, ఇర్రిగేషన్ అధికారులు, తదితరులున్నారు.

మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం.

-ధైర్యం ఆత్మవిశ్వాసానికి ప్రతీక చాకలి ఐలమ్మ.

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి):ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గొప్ప పోరాట యోధురాలు తెలంగాణ పౌరుషాన్ని, పోరాట స్ఫూర్తిని చాటి చెప్పిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ఆశయ స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.

వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం, వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గలవీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని ప్రదాత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉద్బోధించారు.కార్యక్రమంలో వెనుక బడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, రజక సంఘం ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును బాగు చేయించండి సారూ...!

-తహసీల్దార్ ను కలిసిన రైతులు.

కరీంనగర్, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి) వర్షాలతో పాడైపోయిన రోడ్ ను బాగు చేయించండి సారూ అంటూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి పరిధిలోని పొగాకులపల్లె రైతులు గురువారం తహసీల్దార్ విజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం ద్వారా కోరారు.ఇటీవల కురిసిన వర్షాల వల్ల పొగాకులపల్లె నుండి రామకృష్ణకాలనీ కి వెళ్లే రోడ్ గుంతలతో ధ్వంసం అయింది.మందు బస్తాలు,వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలను తీసుకెళ్లేందుకు,కూలీలను తరలించే వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బందిగా ఉంటుందని రైతులు తహసీల్దార్ కు వివరించారు.గతంలో కూడా రోడ్ ఎన్నోసార్లు వర్షాల తాకిడికి చెడిపోయినప్పటికి రైతులే సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించుకున్నామని వినతిపత్రం లో పేర్కొన్నారు. వరికోతల తర్వాత కల్లాల నుండి ఐకేపి కేంద్రానికి దాన్యాన్ని తరలించేందుకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని తహసీల్దార్ ను కోరారు.పొగాకులపల్లె రైతులు సుగుర్తి జగదీశ్వరాచారి,నాంపెల్లి అంజయ్య, బొంతల శ్రీనివాస్, మల్లయ్య, ముంజ రమేష్, అనిల్, గూల్ల సంతోష్, పండుగ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



దుకాణానికి అగ్నిమాపక శాఖ అనుమతి లేదు..

నిజామాబాద్, సెప్టెంబర్ 26: అగ్నిమాపక శాఖకు సంబంధించిన నిబంధనలు పాటించని వస్త్ర షో రూమ్ కు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి గౌతమ్ తెలిపారు. నిజామాబాద్ నగరంలో రాష్ట్రపతి రోడ్డు వద్దగల వస్త్ర షోరూం ఈనెల 26న సినీ తార నేహా శెట్టితో ప్రారంభోత్సవం చేయనున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాష్ట్రపతి రోడ్డులో హంగు ఆర్భాటాలతో ఇరుకు రోడ్డులో.. బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించిన వస్త్ర భవన నిర్మాణం అక్రమమేనని కార్పోరేషన్ తెల్చి నోటీసులు ఇచ్చిన విషయం విధితమే.

కానీ కార్పోరేషన్ నిబంధనలు తుంగలో తొక్కడమే కాకుండా అగ్నిమాపక శాఖకు సంబంధించిన.. అనుమతి లేకుండానే, నిబంధనలు పాటించకుండానే భవన నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సదరు వస్త్ర షోరూమ్ నిర్వాహకుడు సిద్ధమయ్యాడు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ వస్త్ర షోరూం ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మించడం కొస మెరుపు. భవన నిర్మాణం ప్రారంభించి రెండు సంవత్సరాలు.. నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. కానీ ఇప్పటివరకు కనీసం అగ్నిమాపక శాఖ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకపోవడం శోచనీయం.

బుధవారం రాష్ట్రపతి రోడ్డు వద్ద గల వస్త్ర షో రూమ్ ని అగ్నిమాపకశాఖ అధికారులు పరిశీలించారు. అగ్ని ప్రమాదం జరిగితే ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్టారో పరిశీలించారు. అనంతరం నిబంధనలు పాటించని వస్త్ర షో రూమ్ కి అగ్నిమాపక శాఖ నుంచి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి మాట్లాడుతూ? అగ్నిమాపక శాఖ నిబంధనలు పాటించని వస్త్ర షో రూమ్ కి నోటీసులు జారీ చేశామని చెప్పారు.

ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

- మునిపల్లి లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన.

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ.

-గురుకుల పాఠశాల, తహసిల్దార్ కార్యాలయం, మోడల్ స్కూల్, కళాశాల, బుదేరా డిగ్రీ కళాశాల

-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్.

సంగారెడ్డి, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి):ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మునిపల్లి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

మండలంలోని టీ.ఎస్. డెబ్బూ . ఆర్ ఎస్ రెసిడెన్షియల్ పాఠశాలను, మోడల్ స్కూల్ కళాశాలను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను కలెక్టర్ పరిశీలించారు.ధరణి పెండింగ్ ఫైల్ లను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ ల వద్ద ధరణి అప్లికేషన్లు పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా ఉన్నతాధికారులకు ధరణి సమస్యల పరిష్కారం కోసం అవసరమైన అన్ని ఫైల్స్ ను పంపాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో రికార్డుల గదిని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రిలో రోగుల పొందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమయపాలన పాటించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మోడల్ స్కూల్ ను కళాశాలను కలెక్టర్ పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోనట్లు తెలిపారు.విద్యార్థులకు మోడల్ పాఠశాల కళాశాలలో నాణ్యమైన బోధన అందించాలని సిబ్బందికి సూచించారు.

పంచాయతీ రాజ్ నిధులను వెంటనే విడుదల చేయాలి

-ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు హరీష్ రావు బహిరంగ లేఖ

హైదరాబాద్ సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);15వ ఆర్థిక సంఘం కేటాయించిన పంచాయతీ రాజ్ నిధుల విడుదలలో జాప్యం మరియు జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు విడుదల చేయడంలో ఆలస్యం కారణంగా ఎదురవుతున్న సమస్యలు-తక్షణ పరిష్కారం కోరుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు మాజీ మంత్రి సిద్ధిపేట ఎంఎల్ఏ హరీష్ రావు బహిరంగ లేఖ రాసారు.పంచాయతీరాజ్ చట్టాన్ని తెచ్చేందుకు కృషి చేశామని, రాజీవ్ గాంధీ వారసులమని గొప్పలు చెప్పుకునే మీరు సచివాలయం ముందున్న రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా పంచాయతీ రాజ్ చట్టాలను తుంగలో తొక్కడం దారుణం. 15వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్రంలో గ్రామాభివృద్ధి నిలిచిపోయింది. గత 8 నెలలుగా నిధులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్యం కుంటుపడింది. నయా పైస కూడా విడుదల చేయకుండా నిర్వహణను గాలికి వదిలి వేయడంతో గ్రామాలు కునారిల్లుతున్నయి. మురికి కూపాలుగా మారాయి. చివరకు ట్రాక్టర్లకు డీజిల్ డబ్బులు కూడా ఇవ్వలేని పరిస్థితి. కొన్ని చోట్ల అధికారులు అప్పులు చేసి డీజిల్ పోయిస్తున్నారంటే పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీంతో గ్రామ పాలన ఆగిపోయింది. చెత్త సేకరణ నిలిపోయింది. ట్రాక్టర్ మూలన పడింది. స్ట్రీట్ లైట్ల నిర్వహణ లేదు. తాగునీటి సరఫరా నిర్వహణ మూలనపడింది. ఫాగింగ్ లేదు, చివరకు బ్లీచింగ్ పౌడర్ అందించని దుస్థితి. దీంతో గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగీ వంటి వ్యాధుల బారిన పడి ఇబ్బందులు పడుతున్నరు. సొంత జేబు నుంచి డబ్బులు ఖర్చు చెయ్యలేక, ఆ ఆర్థిక భారాన్ని మోయలేక పంచాయతీ కార్యార్థులు మూకుమ్మడిగా సెలవులు పెట్టే దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు.ఒక్క ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులకే కాదు.. పదవీ కాలం గడిచి నాలుగు నెలలైనా సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు సైతం 8 నెలల గౌరవ వేతనాలు చెల్లించని పరిస్థితి ఏర్పడింది. ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు చెల్లిస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నది. మాజీ సర్పంచులు గవర్నర్ ను కలిసి తమ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మొర పెట్టుకునే పరిస్థితి కాంగ్రెస్ పాలనలో వచ్చింది. ఇప్పటికైనా కళ్లు తెరిచి 15వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధులను వెంటనే పంచాయతీలకు విడుదల చేయాలని, పాడై పోతున్న గ్రామ పంచాయతీ వ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన కోరుతున్నాం. అక్టోబర్ లో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన రెండో విడత నిధులను సాధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారూ.జాతీయ ఉపాధి హామీ పథకం తామే తెచ్చామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో పథకం అమలు చేయడంలో తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తుండటం శోచనీయం. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 1200 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మెటిరీయల్ కాంపోనెంట్ కు సంబంధించిన 25శాతం నిధులను విడుదల చేయకుండా చోద్యం చూస్తుండటం రాష్ట్రానికి శాపంగా మారింది. ప్రభుత్వ పట్టింపులేని తనం వల్ల ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పథకానికి సంబంధించి సెప్టెంబర్ 30లోపు యుటిలైజేషన్ సర్టిఫికేట్ ను కేంద్రానికి అందించని నేపథ్యంలో రెండో విడుదల నిధులు కూడా విడుదల కాని పరిస్థితి నెలకొంటుంది. ఇది తెలంగాణ ప్రయోజనాలను మరింత దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.దసరా, దీపావళి పండుగలు సమీపిస్తున్నా నిధులు విడుదల చేయక అనేక మంది వేతలు పడుతున్నారు. వారి వేతలు అర్థం చేసుకొని తక్షణం నిధులు విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేసారు.

తిరుపతిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ .. నిరసనలు, ధర్నాలు, ర్యాలీలపై ఆంక్షలు- ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి, సెప్టెంబర్ 26 : పరమ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో ఆధ్యాత్మికతకు భంగం కలిగించొద్దని తిరుపతి ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు కోరారు. త్వరలో తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో నిత్యం అశేషంగా భక్తులు, ప్రముఖులు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. తిరుపతి నగరంలో ఏదైనా సంఘటన జరిగితే వెంటనే సంచలనం అవుతుందని, కావున రాజకీయ పార్టీలు, మత సంఘాలు, ప్రజా సమూహాలు అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

తిరుపతి నగర ప్రాశస్త్యాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు.ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు పోలీస్ శాఖకు సహకరించాలి. ఆధ్యాత్మికతకు భంగం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నగరంలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు చేయాలనుకున్నవారు ముందుగా పోలీస్ వారికి రోడ్ మ్యాప్ ను వివరించాలన్నారు. పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

రాజకీయాల్లో విద్యావేత్తలకు అవకాశం ఇవ్వండి

-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డా.నరేందర్ రెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి) రాజకీయాల్లో చదువుకున్న మేధావులు, విద్యావేత్తలకు అవకాశం కల్పిస్తే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తనను గెలిపించాలని కోరారు. విద్యావంతులు ఎన్నికల్లో గెలిస్తే ప్రజలసమస్యలనుపరిష్కరించగలరని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా ప్రైవేటు ఉద్యోగులకు అన్ని రకాల వసతులతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనకై కృషి చేస్తానని వెల్లడించారు.. ప్రభుత్వ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల జారీ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. పట్టభద్రులందరు స్వచ్ఛందంగా ఓటు నమోదుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల వివిధ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రానున్న పట్టబద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా , టీపీజేఎంఏ, టీపీడీఎంఈ, రాష్ట్ర ప్రతినిధులు మేధావులు,విద్యావేత్తలు పాల్గొన్నారు. మీడియా సమావేశం అనంతరం జిల్లా కోర్టులో న్యాయవాదులతో, పలు డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ సంస్థలను సందర్శించి తనకు మద్దతు తెలిపాలని కోరారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు...

కరీంనగర్, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి) చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గురువారం రోజున కరీంనగర్ బిజెపి శ్రేణులు పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడ లాడించిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు . చాకలి ఐలమ్మ స్ఫూర్తినీ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాన్‌చెన్ కాల్మొక్త దొర అనే వారితో బందూకులు పట్టించిన వీరచరిత్ర ఐలమ్మ దని, ఆమె చూపిన తెగువ స్త్రీ జాతికి స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ నివాళులర్పించారు. నాటి తరం ఐలమ్మ త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయడానికి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరవల్లి శ్రీనివాస్, నాయకులు పొన్నాల రాము, ఈసం పెల్లి మహేష్, ,శ్రీనివాస్ ,కింణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు..

జూడో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా జూడో అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ జి జనార్దన్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాసారపు తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులుగా నేరేడుకొమ్ము దేవి ప్రసాద్,డాక్టర్ అభినవ్, గోవర్ధన్, కొండ దేవేందర్,కార్యదర్శిగా తిప్పారపు సత్యనారాయణ,సహ కార్యదర్శులుగా మచ్చ శ్రీనివాస్,జే ప్రతాప్,సంపత్ రమేష్,కే మణిదీప, కోశాధికారిగా తిప్పారపు శివతేజలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జూడో కార్యదర్శి జి జనార్దన్ రెడ్డి, సత్య చారి, గీత విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ గీతా దేవి పాల్గొన్నారు.

ఇండస్ట్రీ 4.0 విభాగంలో..నామ్‌టెక్ విద్యార్థులకు 'వరల్డ్ స్కిల్స్' పోటీలలో కాంస్య పతకం

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : ప్రతిష్టాత్మక 'వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్ 2024'లో ఇండస్ట్రీ 4.0 విభాగంలో నామ్‌టెక్ (న్యూ ఏజ్ మేకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) విద్యార్థులు కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఫస్ట్ బ్యాచ్‌కు చెందిన మెకానికల్ ఇంజనీర్లు సత్యజిత్ బాలకృష్ణన్, ధ్రుమిల్‌కుమార్ ధీరేంద్రకుమార్ గాంధీ ఈ ఘనత సాధించారు. ఈ పోటీలు ఫ్రాన్స్‌లోని లియన్లో సెప్టెంబర్ 10 నుంచి 15వ తేదీ వరకు జరిగాయి. వరల్డ్ స్కిల్స్ పోటీలను 'ఒలింపిక్స్ ఆఫ్ స్కిల్స్' అని పిలుస్తారు. ఈ పోటీలు రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తున్నారు. యువకులు తమ ఆశయాలు సాధించేలా ప్రేరేపించడం, అభిరుచిని వృత్తిగా మార్చుకోవడంలో సహాయం చేస్తుంది. ఈ ఏడాది జరిగిన పోటీలలో 89 దేశాలకు చెందిన యువ నిపుణులు ఐదు రోజుల పాటు వివిధ విభాగాల్లో పోటీ పడ్డారు. స్కిల్ ఇండియా మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచానికి నైపుణ్య రాజధానిగా మార్చాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆశయాన్ని బలోపేతం చేస్తూ.. 4 కాంస్య పతకాలతో మొత్తంగా 12 పతకాలతో భారతదేశం 13వ స్థానంలో నిలిచింది. నామ్‌టెక్ తొలి ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ మాస్టర్స్ ప్రోగ్రామ్ (ఐపీఎంపీ 2024) కోహోర్ట్ నుంచి బాలకృష్ణన్, గాంధీ ఇద్దరూ వరల్డ్ స్కిల్స్ జాతీయ అధ్యాయమైన ఇండియా స్కిల్స్ పోటీలో ఛాంపియన్‌లుగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. మాన్యుఫ్యాక్చరింగ్ ఎగ్జిక్యూషన్ సిస్టమ్స్ (ఎంఈఎస్), ఆటోమేషన్ (సిమ్యులేషన్, డిజిటల్ ట్విన్స్), కనెక్టివిటీ (క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఐఐఓటీ), నైపుణ్యాలను పరీక్షించే ఇండస్ట్రీ 4.0 విభాగంలో గ్లోబల్ స్టేజ్‌లో భారతదేశం మొట్టమొదటి పోడియం ముగింపును సాధించింది. మేధస్సు (డేటా అనలిటిక్స్, విజువలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్). ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి ఈ నైపుణ్యాలు అవసరం. కేరళలోని త్రిసూర్‌కు చెందిన బాలకృష్ణన్ (24) మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేసి డిజైన్, మ్యానుఫ్యాక్చరింగ్‌లో స్పెషలైజేషన్‌తో నామ్‌టెక్‌లో చేరారు. ఆయన స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను అభ్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జర్నీ ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. గుజరాత్‌లోని వడోదరలోని శంకరదాకు చెందిన గాంధీ (23) మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ చదివిన తర్వాత అదే ప్రోగ్రామ్‌లో చేరారు.

తెలంగాణ పోరాట తొలి మహిళా ఉద్యమ స్ఫూర్తి చాకలి ఐలమ్మ

ఖమ్మం, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి): నాటి తెలంగాణలో రజాకార్లు, జమీందారులు చేస్తున్న అరాచకాలు ఆగడాలు చూసి సహించలేక వెట్టి చాకిరి నిర్మూలన కోసం, భూ పోరాటాలు నిర్వహించి దొరల గడీలు బద్దలు కొట్టి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యేక చరిత్ర కలిగిన చిట్యాల ఐలమ్మ తెలంగాణ మహిళల ఉద్యమస్ఫూర్తి అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ కొనియాడారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా పలువురు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 1940-47 మధ్యకాలంలో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి నాటి నైజాం నవాబుకు వ్యతిరేకంగా, వారికి సహకరించే జమీందారు, విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి లాంటి దొరలకు వ్యతిరేకంగా తొలి భూ పోరాటాలు నిర్వహించిన వీర వనిత చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళ చైతన్యం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రవీణ్ నాయక్, బానోతు నరసింహ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కె పతే మహమ్మద్, ఎల్ హెచ్ పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య, అంగోత్ మోహన్, బానోతు చింటూ, చింతల వెంకయ్య, పగిడిపల్లి రాములు, అంబడిపూడి సత్యం, గుండ్ల చిరంజీవి, రాయల నాగ శంకర్, పుచ్చకాయల అప్పారావు, శీలం పుల్లయ్య, బద్దల శేఖర్, మేకల మహేష్ బాబు, చల్ల నాగేశ్వరరావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి సత్యం, బండి లక్ష్మి నర్సు, చల్ల వీరన్న, బుడిగి శివ, బానోత్ చింటూ, బొమ్మగాని నాగేంద్రబాబు, బొమ్మగాని సైదులు, మామిళ్ల నాగరాజు, బుర్ర రాజాలు ఆంగోత్ మోహన్, బాదావత్ నాగరాజు, గుండ్ల చిరంజీవి, వల్లనీకొండ రాములు, చింతల వెంకయ్య, బండి ఉపేందర్, చల్లా బ్రహ్మనీ, రాయల నాగ శంకర్, బొమ్మగాని నాగేంద్రబాబు, చల్ల మల్లయ్య, చల్ల నాగరాజు, గడికొప్పుల వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

విశ్వకార్తీక్‌ను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య

-రాష్ట్రస్థాయి స్కేటింగ్ కు స్మార్ట్ కిడ్జ్ విద్యార్థి ఎంపిక

-విశ్వకార్తీక్ ను అభినందించిన స్కూల్ కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య

ఖమ్మం, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థి విశ్వ కార్తిక్ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. వచ్చే నెలలో 3,4 తేదీలలో భువనగిరిలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి రోలర్ స్కేటింగ్ పోటీలకు జిల్లా నుంచి ఎంపికయ్యాడు. ఈ నెల 22 వ తేదీన సర్దార్ పటేల్ స్టేడియంలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రోలర్ స్కేటింగ్ జిల్లా స్థాయి పోటీలలో విశ్వ కార్తిక్ మూడు బంగారు పతకాలను సాధించాడు. రోడ్డు స్కేటింగ్ పోటీలలో, వన్ లాప్ స్కేటింగ్ పోటీలలో, 5 లాప్స్ స్కేటింగ్ కాంపిటీషన్ లో వరుసగా మూడు బంగారు పతకాలను సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేశాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థి విశ్వ కార్తీక్ ను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య గురువారం ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులను చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక, సైన్స్ ఎక్స్పో, పచ్చదనం పరిరక్షత, పర్వదినాల నిర్వహణ, మహనీయుల, జాతీయ పర్వదినాల నిర్వహణ, ఒలంపియాడ్ పోటీలలో ఉన్నతంగా రాణించేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విశ్వ కార్తీక్ అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరువు నష్టం కేసు.. ఎంపీ సంజయ్ రౌత్‌కు 15 రోజుల జైలు శిక్ష

ముంబై సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీజేపీ మాజీ ఎంపీ కిరీట్ సోమయ్య భార్య మేధా సోమయ్య దాఖలు చేసిన పరువు నష్టం కేసు లో ముంబై కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో శివసేన (యూబీటీ) నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్)కు జైలు శిక్ష విధించింది. సెక్షన్ 500 కింద సంజయ్ రౌత్‌ను దోషిగా నిర్ధారించిన ముంబై కోర్టు ఆయనకు 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది. అంతేకాదు, రూ.25 వేల జరిమానా కూడా వేసింది.కాగా, కిరీట్ సోమయ్య కుటుంబ సభ్యులు ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తున్నారు. అయితే, ముంబై శివారులోని మీరా భయందర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.100 కోట్ల టాయిలెట్ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ శివసేనకు చెందిన సామ్నా పత్రికలో వరుస కథనాలు వచ్చాయి. అంతకు ముందు కూడా సోమయ్య కుటుంబీకులు నడిపిస్తోన్న స్వచ్ఛంద సంస్థకు ఇందులో భాగస్వామ్యం ఉందని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ క్రమంలోనే మేధా సోమయ్య 2022 ఏప్రిల్‌లో సంజయ్ రౌత్‌పై పరువు నష్టం దావా వేశారు. ఎలాంటి ఆధారాలూ లేకుండా టాయిలెట్ స్కామ్ పేరుతో శివసేనకు చెందిన సామ్నా పత్రికలో వస్తోన్న కథనాలు తన పరువుకు నష్టం కలిగించేవిలా ఉన్నాయని అందులో పేర్కొన్నారు.

గృహ రుణాలపై దృష్టి సారించాం

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : గృహ రుణాలపై గట్టిగా దృష్టి పెట్టామని పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా తెలిపారు. ఈ రుణాల పంపిణీలో యాభై శాతం వాటా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. గృహ రుణాలు, ఇతర సురక్షిత రుణ ఉత్పత్తులను స్కేలింగ్ చేయడంపై దృష్టి సారించామన్నారు. గృహ రుణాలు, ఆస్తిపై రుణం గత ఆర్థిక సంవత్సరం వరకు పైసాబజార్ ద్వారా 13 నుంచి 15 శాతం అందించామని తెలిపారు. పైసాబజార్ అంతర్గత అంచనాల ప్రకారం.. గృహ రుణాలు, ఆస్తిపై రుణాలు భారీ మార్కెట్‌ను కలిగి ఉన్నాయన్నారు. వార్షిక ప్రాతిపదికన దాదాపు రూ.14 లక్షల కోట్లు పంపిణీ చేయబడతున్నాయని తెలిపారు. భారతదేశం వినియోగదారుల క్రెడిట్ మార్కెట్ దీర్ఘకాలిక వృద్ధికి అనుకూలంగా ఉన్నాయన్నారు. అసురక్షిత క్రెడిట్ మా వృద్ధికి వెన్నెముకగా కొనసాగుతుందన్నారు. సురక్షిత రుణాలను, ముఖ్యంగా గృహ రుణాలను మరింత లోతుగా స్కేల్ చేయడానికి ఉన్న పెద్ద అవకాశంగా గుర్తించామని తెలిపారు. గృహ రుణాలు ఒక కేటగిరీగా ఎక్కువగా ఆఫ్‌లైన్‌లో నడిచేవి కాబట్టి మా దృష్టి ఎక్కువగా పంపిణీ సామర్థ్యాలను పెంపొందించడంపైనే ఉంటుందన్నారు. ప్రస్తుతం ఢిల్లీ ఎన్సీఆర్, ముంబై, బెంగళూరు నగరాలపై దృష్టి సారించామన్నారు. మొత్తం గృహ రుణాల మార్కెట్‌లో 30 శాతం పైగా ఉన్నాయన్నారు. ఈ మూడు నగరాల్లో బలమైన ఆఫ్‌లైన్ ఉనికి కోసం బృందాలను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెక్యూర్డ్ లోన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సాహిల్ అరోరా మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో వినియోగదారుల కోసం ఎండ్-టు-ఎండ్ సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వినియోగదారులు ఉన్న చోట మా ఉనికిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మా వృద్ధి వ్యూహంలో కీలకమైన భాగం బ్యాంకులు, హెచ్ఎఫ్సీలతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం అన్నారు. హోమ్ లోన్, ప్రాపర్టీపై లోన్ ఎక్కువగా ఆఫ్ లైన్ వ్యాపారాలుగా కొనసాగుతున్నాయని, రాబోయే రెండేళ్లలో ఈ ప్రక్రియలోని కొన్ని భాగాలను డిజిటలైజ్ చేయడానికి భాగస్వాములతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు.

దశదిన కర్మకు హాజరైన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి): కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మద్దిని నరసింహారావు తండ్రి మద్దిని అనంతరామయ్య మరియు పండితాపురం గ్రామానికి చెందిన జలగం అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం వారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రవీణ్ నాయక్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కె పతే మహమ్మద్, ఎల్ హెచ్ పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య, అంగోత్ మోహన్, బానోతు చింటూ, చింతల వెంకయ్య, పగిడిపల్లి రాములు, అంబడిపూడి సత్యం, గుండ్ల చిరంజీవి, రాయల నాగ శంకర్, పుచ్చకాయల అప్పారావు, శీలం పుల్లయ్య, బద్దల శేఖర్, మేకల మహేష్ బాబు, చల్ల నాగేశ్వరరావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి సత్యం, బండి లక్ష్మి నర్సు, చల్ల వీరన్న, బుడిగి శివ, బానోత్ చింటూ, బొమ్మగాని నాగేంద్రబాబు, బొమ్మగాని సైదులు, మామిళ్ల నాగరాజు, బుర్ర రాజాలు ఆంగోత్ మోహన్, బాదావత్ నాగరాజు, గుండ్ల చిరంజీవి, వల్లనీకొండ రాములు, చింతల వెంకయ్య, బండి ఉపేందర్, చల్లా బ్రహ్మనీ, రాయల నాగ శంకర్, బొమ్మగాని నాగేంద్రబాబు, చల్ల మల్లయ్య, చల్ల నాగరాజు, గడికొప్పుల వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

మున్నేరు వరద బాధితుల సహాయార్థం కోసం మంత్రి తుమ్మలకు జానకిరామ్ 1లక్ష చెక్కు అందజేత

- కాంగ్రెస్ కార్యకర్త గుత్తా జానకిరామ్ ను అభినందించిన మంత్రి తుమ్మల

పల్లెబోయిన బారతి-చంద్రం, నాయకులు మోత్కూరి శ్రీనివాస్, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం, సెప్టెంబర్ 26 : (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మున్నేరు వరద బాధితుల కోసం కాంగ్రెస్ కార్యకర్త జానకిరామ్ ఖమ్మం జిల్లా కేంద్రంలోని మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో 1లక్ష చెక్కును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు అందజేశారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... అనేకమంది దాతలు ముందుకు వచ్చి బాధితులకు ఆర్థికంగా, నిత్యావసర వస్తువుల రూపంలో అందిస్తూ వస్తున్నారని, అందులో భాగంగానే మనవీయ కోణంతో ఒక సాధారణ కార్యకర్త 1లక్ష రూపాయల